[illegible]

రిజిష్టరునంబరు ఎమ్. 1287.

శ్రీ

# ఆంధ్రసేవ.

యను

విద్యావిషయప్రధానమగు

మాసపత్రిక.

ప్రతిమాసాదిని వెలువడును.

శ్రీలనొసంగు సత్కళల శేషము నాంధ్రమునందుఁ దెల్పఁగాఁ
జాలినయట్టి ప్రౌఢ లనిశంబు శ్రమింపడి జాణఁజేయఁ గాఁ
దేలిన పత్రికాంగన యిదే చనుదెంచెడు నిష్ఠ ధాత్రియై
శీలముగల్గు నాంధ్రులకు సేవయొనర్పఁగ నాంధ్రసేవనాన్.

ఇది

శ్రీరాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యరాట్ప్రభువరేణ్యుని రాజధానియగు
శ్రీమత్పిఠికాపురమున

నున్న

అద్దంకి మాధవశాస్త్రిగారి యాధిపత్యమున
శ్రీవిద్వజ్జనమనోరంజనీముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడి ప్రకటింపఁబడెను.

1918.

కాపీరైటు.

సంవత్సరమునకుఁ జందా రు 3-0-0 లు.
ముందుగాఁ పాఁపాలు మాత్రము.

# విషయసూచిక.


1. స్వవిషయము.

2. వెనిసు.

3. అమలవర్త (A translation to Hamlet) — మ.రా.రా.శ్రీ నందూరి మూర్తిరాజుగారు, బి. ఏ.

4. ఆంధ్రభాషోత్పత్తి. — మ. రా. రా. శ్రీ పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. పిఠాపురము.

5. విజనసదనము (A Novel) — మ.రా.రా.శ్రీ కవుకొండల వెంకటారావుగారు, బి. ఏ. బి. యల్, రాజమండ్రి.

6. గృహనిర్మాణవస్తువులు—మ.రా.రా. శ్రీ హ్లుండి వేంకటరమణయ్యపంతులుగారు, బి. ఎ. బి. సి. ఇ. వ్యవసాయకళాశాల, కోయంబత్తూరు.

7. మానవధర్మములు.

8. వ్యవసాయము—ఒకవ్యవసాయశాస్త్రజ్ఞుడు.

9. అలగ్జాండరు. (Alexander, the Great)

రిజిష్టరునంబరు ఎమ్. 1287.

శ్రీ

# ఆంధ్రసేవ

మాసపత్రిక.
ప్రతిమాసాదిని వెలువడును.

ప్రథమ వర్షము. | జనవరి 1918. | సంచిక 7.

శ్లో. వితరతిగురుఃప్రాజ్ఞే విద్యాం యథైవ తథాజడే
నచఖలు తయోర్జ్ఞానే శక్తింకరోత్యపహంతివా
భవతిచతయో ర్భూయాన్భేదః ఫలం ప్రతితద్యథా
ప్రభవతి శుచిర్బింబగ్రాహే మణిర్నమృదాదయః.
(ఉత్తరరామచరితనాటకము.)

## స్వవిషయము.

ఆంధ్రభాషాభిజ్ఞులారా!

పరమేశ్వరునికరుణావిశేషమువలన నాంధ్రసేవ కారుమాసములు గడచినవి. శిశు వుద్భవించినతర్వాతఁ గొంతకాలమువఱకు దాని స్వరూపస్వభావాదులను నిర్ణయించుట కితరుల కెట్లుసంశయముగొలుపుచుండునో యటులనే మాయాంధ్రసేవయొక్క స్వరూపస్వభావాదులను గుఱించి యనేకులకు సంశయము వొడముచున్నది. దానియాకృతి యిటు లుండిన బాగుగ నుండునని కొందఱును, నటు లుండిన బాగుగనుండునని మఱికొందఱును వివిధపద్ధతులఁ దెలుపుచున్నారు. వారందఱిని మాయొనర్చువిన్నపము సావధానమనస్కులరై వినవల

యునని యిందుమూలకముగాఁ బ్రార్థించుచున్నాము.

ప్రపంచములో నేవ్యక్తియైనను జన్మించిన దేశముయొక్క లక్షణములకు విరుద్ధముగ సంచరించుట యసంభవమని యెల్లరు నెఱిఁగినదే. దేశలక్షణములను గలిగియుండుటే కాదు. కుటుంబలక్షణములను గూడఁ గలిగి యుండును. దేశలక్షణమును దెలిసికొనుట కనేకులకు సాధ్యమగును గాని కుటుంబలక్షణమును దెలిసికొనుటయాకుటుంబము వారి నెఱింగినవారికిఁ గాని సులభసాధ్యము గాదు వ్యక్తియొక్క లక్షణమునుబట్టి వంశము వారిలక్షణమును గ్రహించుట లోకమర్యాదయై యున్నది. ఈయాంధ్రసేవవిషయమైకూడ నటులనే గ్రహింపనగును.

ఇఁక నీవ్యక్తియొక్క భావిస్వరూపాదులను గుఱించి యేమయిన దెలుపఁగలరా యని యడిగినయెడల నది యావ్యక్తి మెలఁగుచుండు పరిసరమునుబట్టియు దాని కీయఁబడు నాహారాదిపదార్థములనుబట్టియు దానియొక్క సంరక్షణమునుబట్టియు మారుచుండును. ఈమూఁడింటిలో సంరక్షణ మొక్కటియే పత్రికానిర్వాహకులయం దున్నది. పోషణము ప్రస్తుత మాంధ్రదేశమున నివసించువిద్యాధనికులచేతులలో నున్నది. పరిసరము కాలగర్భమున నున్నది. ఈమూఁడును గలిసి దాని నెట్టివ్యక్తిగ మార్చునో కాలమే నిర్ణయించవలసియున్నది. కావున మాయందు దయయుంచి మాకు హితబోధమొనర్చువారి కందఱకును మాయొనర్చువిన్నప మిది. మేము సాధ్యమైనంతవఱకు వారి యాప్తవాక్యముల ననుసరింపవలయుననియే ప్రయత్నించుచున్నాము కాని పైనఁజెప్పఁబడినటుల దానిస్వరూపము పైమూఁడుకారణముల ననుసరించి యుండును గావున భేదము వెంటనే పొడకట్టదనియు నట్టి భేదము గాన్పించకపోవుటచే వారిమాటలను బాటింపలేదని గ్రహింపవలదనియు మేము వినయపూర్వకముగా విన్నవించుకొనుచున్నాము.

ఆంధ్రసేవ దినదినాభివృద్ధినొంది చిరకాలము విహితకృత్యముల నెరవేర్చు గాక. ఆంధ్రసంఘము తత్కార్యనిర్వహణమున సమితసుఖములఁ బడయుగాత. మంగళంమహత్. శ్రీ శ్రీ శ్రీ.

# వెనిసు.
## (Venice.)

ప్రపంచములోని నగరములన్నిఁటిలోను మిక్కిలియందముగ నుండి యత్యద్భుతములగు ప్రాసాదములు, వీధులు, మతాలయములు మున్నగువానిచే నేత్రపర్వంబొనర్చు నగరరాజంబనఁదగు 'వెనిసు' నగరమిటలీదేశమున కలంకారమును దెచ్చిపెట్టుటకు నుంచఁబడిన కస్తూరితిలకమాయన నొప్పుచు నాదేశమున కుత్తరభాగంబున వెలయుచున్నది. ప్రాసాదము లాకాశమునంటుచున్నవనియు, నగడ్తలు పాతాళపర్యంతము వ్యాపించియున్నవనియు వర్ణించు మనహిందూదేశములోనికవులకల్పన లతిశయోక్తులని పాశ్చాత్యులచే నిందింపఁబడుటకుఁ బరమేశ్వరుఁడు జాలినొంది యట్టినిందను వారుగొంతవఱకైనఁ దగ్గించుటకోయన వారిఖండమునందేయున్న యిటలీలోని యొకభాగముననున్న 'వెనిసు' వాసులకు వలయునాయురారోగ్యైశ్వర్యములను బ్రసాదించి వారు తమనగరమును హిందూదేశములోనికవులు వర్ణించునంతటి మహాత్త్వముగఁ గాకపోయినను వారివర్ణనలను జ్ఞప్తికిఁదెచ్చునట్లయినను నిర్మించుకొనునటులఁ గరుణించియున్నాఁడు. భగవంతుని యీయవ్యాజకరుణ వెనిసువాసులపై నేలఁ బ్రసరింపవలయును? మనపై నెందులకుఁ బ్రసరింపఁగూడదు? సమయమునకై వేచియుండినయెడల వెనిసువాసులపైఁ గరుణజనించినటులే యెప్పుడో యొకప్పుడు మనపైఁగూడ నాతనిదయార్ద్రదృష్టి ప్రసరించునని భ్రమపడవలదు. వారట్టియైశ్వర్యసంపన్నులగుటకు వారుపడినశ్రమయే ముఖ్యమైనకారణము. భగవంతుఁడు శ్రమపడువారి కనుకూలించు

నుగాని తద్విముఖులకుఁ బ్రసన్నుండుగాఁడు. వెనిసునగరవాసు లెట్టి శ్రమలకోర్చి కార్యదీక్షనుబూని కార్యసాఫల్యమునొందిరో యిచటఁ దెలుపఁబడును.

ప్రస్తుత మీనగరమునిలిచియున్నస్థలము పదియేనుశతాబ్దములకిందట మానవుఁ డడుగిడుటకైన వీలులేకుండనుండు నొకబురదనేల. ఇదియిటులుండఁ గొంతకాలమునకు నిటలీదేశముమీఁదకు విదేశీయులైన మతాంతరులు దాడివెడలిరి. వారిధాటికాగలేక యనేకులు లోఁబడిరి. కాని 'వెనిటి' (Veneti) యను నొకతెగవారు తమస్వాతంత్ర్యమును నిలువఁబెట్టుకొననెంచి సముద్రప్రాంతములకుఁ బారిపోయి యచట శత్రువులు సులభముగాదాటుటకు వీలులేని సముద్రపుపాయలనుదాటి సమీపమున 'లిడో' (Lido) నదియొడ్డుననున్న యొకచిత్తడినేలను దమకువాసముగాఁ జేసికొనిరి. అచట వారు తీగలు మట్టిమొదలయినవానితోఁ గుటీరములను నిర్మించుకొని కాలమును గడపుటమొదలుపెట్టిరి. అహాహా! స్వాతంత్ర్యలక్షణమనిన నట్టిదకదా! స్వాతంత్ర్యముండినయెడల మరుభూమినైనను వాసయోగ్యముగ భావించుచుఁ దద్రిహితమైన స్వర్గతుల్యమగు ప్రదేశమునైనను వాసయోగ్యముకాదని తృణీకరించు వారియభిలాష నేమనికొనియాడవచ్చును!

వారికి నివసించుటకుఁదగిన తావుదొరకుటయు, వారు మాంసాహారులగుటకుఁదోడు చెంగట నపారమైనసముద్రము వ్యాపించుటయు వారికాశాపూర్తియైనటులఁ గానిపించెను. 'కావున విదేశీయు లాదేశముపై దండువిడిసియున్నంతకాలమేకాక తరువాతఁగూడ వారా ప్రదేశమును విడువఁగుతూహలములేనివారైరి.

క్రమక్రమముగాఁ గొంతకాలమునకు వారు మంచినేర్పరులగు

నావికులును వర్తకులును నయిరి. ఆప్రాంతములోని సముద్రపుపాయలు వారికిఁ దెలిసినట్లొరులకుఁ దెలియవు. సముద్రముపైఁ బ్రయాణముచేయుటలో వారినిబోలినసాహసులు మరెచ్చటను గాన్పించెడివారుకారు. అందుచే నొక్కొక్కశతాబ్దము గడచినకొలఁదియు వారున్నతదశలోనికి వచ్చుచుండిరి. వారియౌన్నత్యమునుబట్టి వారివాసస్థానముగూడఁ గ్రమక్రమముగా ననేకవైభవములతోఁ జెలఁగుటకుఁ బ్రారంభమయ్యెను. అచ్చటివర్తకులు చిన్నచిన్నజమీందారులుగ వృద్ధినొందిరి. ఆనగరమునకుఁ బ్రభువు మహదైశ్వర్యసంపన్నుండగు నొకరాజుగాఁ బరిణమించెను. ఇటలీదేశములోని నగరములన్నిఁటిలోవలెనే యచటఁగూడఁ బ్రజాస్వామ్యముగలిగిన యొకప్రభుత్వ మేర్పాటు చేయఁబడెను.

ఐరోపాఖండమునకును ప్రాగ్దేశములకును బూర్వకాలములో జరుగుచుండినవర్తకమంతయు నానగరమార్గముననే జరుగుచుండెను. అందుచే నచటివారందఱును నచిరకాలములో మిక్కిలిధనవంతులైరి. ఆధనమును వారు తమనివాసమును మిక్కిలియందమైనదానిగాఁ జేయుటకు వినియోగించిరి. ప్రతిబురదనేలయందును లోపల గట్టిస్థలము దొరకుపర్యంతము చేవగలదూలములను దింపిరి. ఈవిధముగ దూలములచే గట్టిచేయఁబడిన పునాదులమీఁద సాధారణమైనరాతితోను, వివిధవర్ణములచలువరాలతోను చెప్పనలవికాని యితరములగు నపూర్వములు నమూల్యములునగు వస్తువులతోను గట్టఁబడిన మంచిప్రాసాదములు బయలువెడలెను. ఈకట్టడములు పూర్తియైనపిమ్మట గృహోపరిభాగములయందును గృహాంగణములయందును చిత్తరువులు, ప్రతిమలు, వివిధవర్ణములరాలతోఁ జిత్రింపఁబడిన యందమైన లతాచక్రములు, వానివానియందునేర్పరులగు పనివాండ్రచేఁ జిత్రింపఁబడె

ను. ఇట్టిస్థూలముగఁ గాన్పించు నలంకారములుమాత్రమే కాదు. ఆనగరవాసులు ప్రపంచములోఁ దాములోఁబఱచుకొనిన యితరదేశములలోని నగరములనుండి దోచుకొనినధనమునంతయు నీప్రాసాదములలో దాచుకొనిరి. ఈప్రాసాదములమధ్యనుండు వీథులన్నియు నీటిమయములుగనుండి యొకరియింటినుండి మఱియొకరియింటికి నావలపై వెడలవలసియున్నది.

తమనగరము నలంకరించుకొనవలెననెడి యీయమితావేశము నగరమున నేవైపునకు దృష్టిసారించినను మనకుఁ బొడకట్టఁగలదు. అన్నిఁటికంటె నెక్కుడుగ వారిమతాలయమును వీక్షించిన నది బాగుగఁ గన్పట్టును. అది 'మార్కు' (St. Mark) అనుక్రైస్తవఋషిపేరఁ గట్టఁబడెను. ప్రపంచములోని వైచిత్ర్యములలో నీమతాలయమొక్కటి యని చెప్పవచ్చును. రమ్యములయినప్రదేశముల వీక్షించుకుతూహలముగలవారందఱు నీమతాలయప్రాకారములయందు లెక్కకుమీఱి కాన్పింతురు. ఆమతాలయమునకు గోపురములును శిఖరములును లేక యుపరిభాగము వలయాకారముగ నుండుటచే సింహద్వారమునకు వెలుపలనున్న బయలునుండి వీక్షించిన నది యొకమతాలయమువలెఁ గాన్పించదు. దానిమంటపములయందలి యడుగునేల బంగారువికారముగ నుండి నాలుగుమేలయినగుఱ్ఱములయొక్క కంచుప్రతిమలను వానివెనుక రంగులుగల పెద్దగ్లాసుకిటికీలను గలిగి యువిమిక్కిలియందముగ నుండును. దానిస్తంభములు చలువరాలతోను, వివిధములయినరంగులు గలిగిన సామాన్యమైనరాలతోను జేయఁబడినవి, దానిపైభాగమునందనేకములయిన ప్రతిమలు గలవు. దానిని జూచినయెడలఁ బ్రపంచములోని వివిధదేశములలోని ధనమునచటఁ గూడఁబెట్టిరాయనునట్లుండును. ఎండవేళ దానినిజూడ నేగుదెంచిన

యెడల లోపలఁబ్రవేశించగనే కండ్లుచీకట్లుగ్రమ్మి యేమియు గాన్పిం
పకుండ నుండును. కాని కొన్నినిమిషములు గడచినకొలఁదియు ననేక
వర్ణములు దృష్టిపథమునఁబడును. అప్పుడు నేల సహస్రవర్ణములుగలి
గిన మయూరవర్ణముల చలువరాలతో నమర్పఁబడినదిగను, శిరము
నెత్తి దృష్టిపైకిసారించుటతోడనే యుపరిభాగమంతయు బంగారువికార
మైన వర్ణముతో నొప్పునదిగను గన్పట్టును. ఇట్లు గొంతదూరము న
డచినతర్వాత నొకప్రసిద్ధికెక్కిన చిత్రకారునిచేవ్రాయఁబడిన యొక
చిత్తరువు గానిపించును. చీఁకటిగ నుండుటచే మొదటనేమియుఁ గన
పడక క్రమక్రమముగా వివిధములై యత్యద్భుతములయిన రంగుల
న్నియుఁ గాన్పించుటచేఁ గలయూయని భ్రమజనించును. ఈపెద్దమ
తాలయమునందొకమూల నొకచిన్నప్రతిమ గలదు. అది యామతా
లయముఁగట్టిన ముసలివానిప్రతిమ. అందాతఁడు చంకకఱ్ఱలపై నా
నుకొని ముక్కుమీఁద (వ్రేలుపెట్టుకొనినటులఁ గాన్పించును. అదియ
టులుండుట కొకకథ చెప్పెదరు. ఆతనియొక్క ప్రఖ్యాతినిబట్టి ప్రా
గ్దేశములనుండి యాతనినిబిలిపించిరఁట. ఆతఁడుపొట్టివాఁడు. ఆతనికి
దొడ్డికాళ్లు, కురూపి. అయినప్పటికిని ఆయాలయములోని యలంకార
ములలోఁ దనప్రతిమకూడ నొకచోట నుండుటకొప్పుకొనినఁగాని దా
నినిగట్టనని యాతఁడు తెలిపెనఁట. ఆనగరాధికారి యేలాగుననైన
నాతనివలన నాయాలయమును గట్టింపనెంచి మొదట నొడంబడిక
లో నొప్పుకొనెను. కాని యొకనాఁడీముదుసలి తనలో "అయ్యో!
నేననుకొనినటులఁ గట్టలేకపోయితినే!" యని యనుకొనుటను పరో
క్షమునుండి యాయధికారి వినెను. సందుదొరకినదనుకొని యాయధి
కారి "అట్లయినయెడల నాయొడంబడికయొక్క కట్టుబాటునుండి నే
ను విముక్తుఁడనైతిన" ని యాతనితోఁబలికి యాలయములోని యొక

చీఁకటిపురాలయందుఁ జిన్నప్రతిమను మాత్రమే యుంచెను.

ఈమతాలయముగాక నగరాధికారుల ప్రాసాదము మఱియొక ముఖ్యమైనకట్టడము. దానిసమీపమున "నిట్టూర్పులవారధి" యను పేరఁబఱగుచు సార్థకనామమును వహించుచున్న యొకవంతెన గలదు. దానికానామమిటులఁ గలిగెనఁట. అది వీథికి రెండువైపులనున్న ప్రభుత్వమువారికోటను, కారాగృహమును గలుపుచున్నది. వీథులన్నియు నీటిమయములు గనుక నావంతెన కట్టవలసి వచ్చినది. అనేక రాజద్రోహ నేరస్థులు కోటలో విచారింపఁబడి కారాగృహమందుం చఁబడుటకో, యురిదీయఁబడుటకో యీవంతెనమీఁదనుండి రెండవ ప్రక్కకుఁ గొంపోఁబడిరి. అట్లువారు పోవుచుఁ దమకుటుంబములను స్నేహితులను ప్రపంచమును వదలిపెట్టుచున్నామనుమాట జ్ఞప్తికిఁదెచ్చుకొని నిట్టూర్పులను విడుచుటసహజముగదా! అందుచేతనే యీవంతెన యీసార్థకనామమును వహించుచున్నది.

ఇట్టియుత్తమమైన కట్టడములుగలిగిన యీనగరమును ప్రవేశించుట కాధునికకాలమున నెవ్వరైన నుత్తరమున భూమివైపుననుండి వెడలఁదలఁచుకొన్నయెడల రైలుమీద ద్రాక్షతోటలు వరిపొలములు మున్నగు ఫలవంతమైన భూములనుండి వెడలి యీనగరము యొక్క స్టేషనునందు రైలుదిగుటతోడనే యదివఱకుఁ జూచినప్రపంచమును వదలి యద్భుతమైనలోకములోఁ బ్రవేశించినటులఁ గాన్పించును. ఏలయన వెన్నెలవెలుఁగు తనపూర్ణకళలతోఁ బ్రకాశించు రాత్రివేళనే పథికుఁడచటఁజేరినయెడల నాతనికళలు నగరమంతయు వ్యాపించియున్న నదులపైనను ధవళములగుప్రాసాదములమీఁదను బ్రసరించి యీపాంథునకుఁ గన్నులపండువు గావించును. అతఁడుస్టేషను వదలుటతోడనే యొకచిన్ననావమీఁద నెక్కి యనేకపాయలు గలి

గిన యానదులమీద వంకరటి కరగఁ బోవుచున్నప్పుడు నగరములోని గృహాంగణములయందలి దీపములన్నియుఁ బ్రతిఫలించి ద్విగుణముల గుటయేకాక యాకసమునను న్న నక్షత్రమండలము కూడ నటులనే కాన్పించును. అప్పుడానీటిలోఁ బ్రతిఫలించుచున్న యీనక్షత్రముల యొక్కయు దీపములయొక్కయు రామణీయకమును వర్ణించుటకు మహాకవులెవ్వరయినఁ బూనుకొనవలెను గాని యీలేఖినికి శక్తి చాలదు. ఏలయన నానగరము మిక్కిలిధనవంతమైనది. అందుచేత మన హిందూదేశములో ధనలోపముచే మినుకుమినుకుమని నగము కనఁబడి నగము కనఁబడక యుండుదీపములవలెఁ గాక యానగరములోని ప్రాసాదములలో దీపములు విద్యుత్ప్రకాశితములో వాయుప్రకాశితములో యగుటచే నవి మిక్కిలికాంతి నిచ్చును. అట్టికాంతిగల దీపములు ప్రతిఫలించునప్పుడు స్వాభావికముగఁ గాంతిమంతములగు నక్షత్రములకును కృత్రిమములయినను మిక్కిలికాంతిమంతములుగాఁజేయఁబడిన దీపములకును మానవనేత్రములు భేదమును గనిపెట్టుట మిక్కిలికష్టము. నావ సందులన్నియుదాటి పెద్దవీధి లేక కాలువలోనికి వచ్చునప్పటికి రామణీయకము క్రమక్రమముగా హెచ్చి యచట వర్ణనాతీతముగ నుండును. ఏలయన నానావ యాపెద్దనదిని బ్రవేశించుటతోడనే యానది తిన్ననైన యొకపెద్దవెండిరేకువలె వెన్నెలలోఁ బ్రతిఫలించుచుఁ గాన్పించును. ఆనీటిలోఁ బ్రతిఫలించుచున్న యా ధావళ్యము ప్రక్కనున్న తెల్లనిప్రాసాదములయొక్క గోడల తెలుపును వెలవెలబోవుదానిగఁ జేయును. ఈవీధికి సాటి ప్రపంచములోనెచ్చటను గాన్పించదు. అందుందు గృహములలో నొక్కొక్కటియు నొకరాజభవనమువలె నుండును. అన్నిరాజభవనములొక్కచోట నుండు భాగ్యము మఱియేనగరమునకున్నది? ఎచ్చటనైన నట్టినగర

మున్నను, నచటవీధులలో సామాన్యమైనగుఱ్ఱపుబండ్లు, ట్రాంబండ్లు మోటారుబండ్లు మున్నగునవి మాత్రమే తిరుగుచుండును. కాని యిచటనో? సామాన్యపుగుఱ్ఱపుబండ్లకు బదులు నావలే యొకచోట నుండి మఱియొకచోటికిఁ బోవును. ట్రాంబండ్లు మోటారుబండ్లకుబదులు చిన్నచిన్నస్టీమరులు వీధులలోనుండి పలుమారు నడచుచుండును. ఇచ్చట వీధులలో నేవిధమైన బండ్లచప్పుడును లేక నిరంతరము నిశ్శబ్దముగ నుండును. ఎప్పుడైనఁ జప్పుడు వినఁబడినను నది నావయొక్క తెడ్లచప్పుడో, స్టీమరుచప్పుడో, లేక సంతోషవిహారార్థమై మనుజులు నావపై వెడలుచుఁ బాడుపాటలో నైయుండును.

అనేకశతాబ్దములకుఁ బూర్వము కట్టఁబడినను, ఈయిరువదియవ శతాబ్దమునఁగూడ నింతయత్యద్భుతముగఁ గన్పట్టుచుఁ బ్రపంచములోని నగరములలో సాటిలేని ప్రఖ్యాతి నొందునటులఁ దమనగరమును వెనిసువాసులు చేసికొనుటకు ముఖ్యమైనకారణమేది? వారి దేశాభిమానమేకదా? దేశాభిమానమున్న యెడల మానవుఁడు మరుభూమినైనను స్వర్గతుల్యముగఁ జేసికొనఁ గలఁడని తెలుపుట కీవెనిసువాసులును వారినగరము ప్రత్యక్షనిదర్శనములుగఁ గన్పట్టుచున్నారుగదా!

(గ్రహము ప్రవేశించును.)

అమలు—ఆర్తత్రాణపరాయణు లగునో గీర్వాణులారా! రక్షింపుఁడు.
ఓభూతరాజమా!

సీ. ఆరోగ్యదాయివో ♦ సమరదూతవో లేక కీడుచేసెడు పెద్ద ♦ పీడవో కా-
స్వర్గసమానీత ♦ శాంతానిలంబవో నరకసంబంధివో ♦ కరువలివో కా
నీమది సద్వృత్తి ♦ నెలకొనియుండెనో చెడుఁగు లేవైనను ♦ జేయుదో కా-
నీయాకృతిని గన్న ♦ నిన్నొన్ని ప్రశ్నలు వేయ నామనమెంతో ♦ వేగిరింపు
గీ. చుండె నిన్ దండ్రివగు నను ♦ లుండవంచుఁ
బలుకరించెద నాతోడఁ ♦ బలుకవేల
నన్ను మాయలముంచక ♦ నాకుఁ దెల్పు
మేల చైత్యము వెలువడి ♦ యిట్లు తిరుగ?

అయ్యో! నిన్ను విధ్యుక్తముగ ఖననమొనరించితిమే. నీచితి నిన్నేల బయలఁద్రోసినది? స్వర్గస్థుఁడవయ్యు మరల నాయుధములను ధరియించి యీ వెన్నెలరేల భయంకరముగ నీవేల సంచరించెద వేల? ప్రకృతిమాయామోహితుల మైన మేము మామందమతుల కందరానియూహలచేఁ దొట్రుపడుచుంటిమి. దీనికంతకుఁ గారణ మేమో, మే మేమి చేయవలయునో యానతిమ్ము.

(గ్రహము అమలుని రమ్మని సైగచేయును.)

హారేశు—అది నిన్నుఁ దనతోఁ గూడ రమ్మని సైగసేయుచున్నది. నీ కేకతమున నేదో చెప్పఁగోరుచున్నది కావలయును.

మారశీలు—చూడుడు! ఎంత యాదరణపూర్వకముగఁ బిలుచుచున్నదో! కాని నీవు దానితోఁగూడఁ బోరాదు.

హారేశుఁడు—కూడదు. ఏమైనను సరే. పోఁగూడదు.

అమలుఁడు—అది మాటలాడకున్నదిగనుక నేను దాని ననుసరించి పోయెదను.

హారేశు—రాజా! వలదు. వలదు.

అమలుఁడు—ఏమి? భయమేమి? నాకుఁ బ్రాణమన్నఁ దృణప్రాయము. ఆత్మ యంటివా నాశనరహితము. కాన దాని నది యేమియుఁ జేయఁజాలదు. అదిగో! మరలఁ బిలుచుచున్నది. పోయెదను.

హారేశు—ప్రభుకుమారా! అది నిన్నే వెల్లువకడకో, అగాధమగుసముద్రతీరమున

నెత్తుగాఁ బెఱిగి భయంకరమైనయీపర్వతశిఖరము మీఁదికో, కొనిపోయి యి క్కడ నీమదిఁ జెఱచుట కేదైననొకఘోరాకారమును దాల్చిన నేమి కావలసి నది? ఆలోచింపుము. నే నేమియు నక్కఱలేదు. అట్టిభయోత్పాతమైన చోటు! క్రింద నగాధమై ఘూర్ణిల్లుసముద్రము! ఇది యెంతటివానికైన గుండె పగులఁజేయక పోవు.

అమలు—అది నన్నింకను బిలుచుచున్నది. పద నేను వచ్చుచున్నాఁడను.

మారశీలుఁడు—రాజా! నీవు పోవుటకు వలనుగాదు.

అమలుఁడు—అబ్బా! నన్ను వదలుఁడు.

మారేశుఁడు—శాంతింపుము. నీవు పోరాదు.

అమలుఁడు—నాకర్మసూత్రము నన్నీడ్చుకొనిపోవుచున్నది. నాగుండె ఱాయి యైపోయినది. అదిగో! అది యింకను నన్నుఁ బిలుచుచునే యున్నది. అయ్యో! నన్ను విడిచిపెట్టుఁడు. నన్నడ్డగించినవారి నింక సహింపను. దానిసాహాసమునకుఁ బంపెదను. నే నిదె చెప్పుచున్నాఁడను. దూరము గఁ బొలఁగుఁడు—(గ్రహముతో) ఇదిగో! వచ్చుచున్నాఁడను. పద.

(అమలుఁడు భూతము నిష్క్రమింతురు.)

మారేశుఁడు—ఏమేమో యూహలు గలిగి తెగించినాఁడు.

మారశీలుఁడు—మనముకూడ వెంబడింతము రా! ఇప్పు డాతనిమాటలు పాటించ యూరకుండుట తగదు.

మారేశుఁడు—తరువాతిసంగతి చూడుము! ఇది యెట్లు పర్యవసించునో!

మారశీలుఁడు—ధర్మారక్రరాజ్యమున కేదో మూడినది.

మారేశుఁడు—అంతయు దైవవశము.

మారశీలుఁడు—ఔనుగాని మన మాతనికడకుఁ బోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

## పంచమరంగము.

---

ప్రదేశము—సావడియొక్క మరియొకభాగము.

ప్రవేశము—భూతము, అమలుఁడు.

అమలుఁడు—ఎక్కడికిఁ గొంపోయెదవు నన్ను? చెప్పుము. నే నిఁక ముందునకు రాను.

భూతము—నన్ను బాగుగఁ జూడుము.

అమలుఁడు—చూచుచున్నాఁడను.

భూతము—నే నగడుమంటలపాలయి పోవలసినసమయము వచ్చినది.

అమలుఁడు—అయ్యో! పాపము. భూతమా!

భూతము—నన్నుఁ జూచి జాలిపడనక్కఱ లేదుగాని నేను జెప్పుమాటలు మాత్రము శ్రద్ధగ గమనింపుము.

అమలుఁడు—చెప్పుము. నేను వినుటకు బద్ధుఁడనై యున్నాఁడను.

భూతము-వినినతరువాతఁ బ్రతీకారము సేయుటకుఁగూడ బద్ధుఁడవై యుండవలయును.

అమలుఁడు—ఏమి?

భూతము—నేను నీతండ్రియాత్మను. కొంతకాలము రాత్రులు మాత్రము సంచరించుచుఁ బగలెల్లఁ దిండిలేకుండ మంటలలో బ్రమందవలసినస్థితిలో నుంటిని. నా జీవితకాలములో నేను జేసినపాపములు నశించిపోవువఱకు నిట్లుండవలయును. నానరకబాధలన్నియు నీతోఁ జెప్పరాదు గాని వాని నేమాత్రము వినినను నీ గుండె నీరగును. కనుల నంధకారము గ్రమ్మును. ఒడలు గగుర్పొడుచును. కాని పరమరహస్యములన్నియు శరీరివగు నీకుఁ జెప్పరాదు. నీతండ్రిపై నీ కేమైనఁ బ్రేమయున్నది యున్నయెడల—వినుము—శ్రద్ధగా వినుము.

అమలుఁడు—ఏమది?

భూతము—వానిని ఘోరముగఁ జంపినినీచునిపైఁ బగఁదీర్చుకొనుము.

అమలుఁడు—చంపుటే!

భూతము—చంపుటలోనను ఘోరమైననరహత్య! హత్యలలోనికెల్ల నీచాతినీచమైన హత్య! అతివిపరీతమైనహత్య! లోకవిరుద్ధమైనహత్య!

అమలుఁడు—అట్లయిన శీఘ్రముగఁ జెప్పుము. వాయువేగమనోవేగంబులం బోయి

పగఁదీర్చుకొందును. శరవేగంబునంబోయి పగతుర నిర్జింతును.

భూతము—నీవందునకుఁ దగినయట్లే కనఁబడుచున్నాఁడవు. నీవు మత్కార్యమునకై బహుమందముగను జాగ్రత్తగను నడచుకొనవలయును. తొందర పడరాదు. వినుము.

గీ. నన్నుఁ బాము చంపి ♦ నదియంద్రుదు విందువ!
జనులచెవుల విషము ♦ జొనిపి రిట్లు
నన్నుఁ జంపినట్టి ♦ నరనాగమే సుమీ
నాదు సింహపీఠిఁ ♦ బాదుకొనియె.

అమలుఁడు—అన్నా! పినతండ్రి! తండ్రిని నూపినతండ్రివా నీవు! పాపరి! ఇంతునకా? నామనసు బాధించుచున్నది!

భూతము—ఆ! వాఁడే! అగమ్యాగమనశీలుఁ డగుసాధ్వీపాదపశువే! అచండాలుఁడే! తనమాయోపాయప్రావీణ్యముచే గుణము దెలుచుట కాతనికిఁ గలనేరుపరితనము నేమనిచెప్పను—అట్టితననేర్పునఁ బుణ్యశీలయనఁబరగు నారాణిమనసును దనవశము చేసికొనినాఁడు. అమలవర్మా! చూచితివా యెట్టివిపరీతమో!

గీ. అగ్నిసాక్షిగఁ బరిణయం ♦ బైనయట్టి
హృదయబంధమ్ముఁ దెగఁద్రెంపి ♦ యెంతుగాని
నాకుఁ బోలికలేనిదౌ ♦ నటినిబట్టె
వలపెఱుంగునె గుణముల ♦ విలువ తనయ.

ఉ. ఎంతటిభోగమయినఁ ద్యజి ♦ యింతురు కూడనిదాని నిర్మల
స్వాంతము గల్గుసాధ్వు లని ♦ శంబును స్వర్గసుఖంబొనర్గుడీ
మంతుని గూడియుండియును ♦ మాయలమారులు నీచకూటమిన్
వింతగఁ గోరుచుందురు ♦ నీచపుప్రేమకు నైజ మద్దియే.

కాని వినుము. ప్రభాతవాయువులు వీచుచున్నవి. సంగ్రహించి చెప్పెదను. నావాడుకచొప్పున నేను మధ్యందినమున నుద్యానమున నిద్రించుచుండ నెవ్వరును లేనితరి నీపితృవ్యుఁడు చేతవిషపాత్రతో నందుఁ బ్రవేశించి నాకర్ణపుటములలో దానిం బోసినాఁడు. అది మానవరక్తమున కతివికటమైనది గనుక శీఘ్రముగఁ బాదరసమువలె రక్తనాళములం దంతటఁ బాఱికి పాలలోఁ దోడుఁబోసినట్లు రక్తమంతయుఁ జేరుకొనునట్లు చేసినది. తోడనే కుష్ఠరోగము వలె నాయొడలంతట, శంతులు లేచి వణకు ప్రారంభమయ్యెను. ఇట్లు నిద్రిం

చుచుండఁగ నాతమ్మునిచే నాప్రాణమును, రాణియు, రాజ్యము నపహరింపఁబడినవి. నాపాపపుష్పములు వికసింపకమునుపే, ప్రాయశ్చిత్తమక్కఱలేకయే తుదముట్టింపఁబడినాఁడను. నాపాపము లన్నియు నాతలనే యుండినవి. ఎంతదారుణము! ఎంతదారుణము! నాయందు నీ కాత్మభావ మున్నయెడల దీని సహింపరాదు. ధర్మార్కపురీశ్వరునిపర్యంకము కులటలకూటమి కిరవుగా సహింపకుము. కాని యింకు నీ వెట్లు ప్రవర్తించినను నీమనసును మాత్రము చెఱచుకొనకుము. నీతల్లికిని హానిఁదలంపకుము. ఆమెను దైవశిక్షణమునకును, హృదయమున సంతతమును దేలుకుట్టినట్లు సంతాపమును గలిగించునంతరాత్మవేదనలకును బాలుపడ విడువుము. నీవు వెంటనే పొమ్ము. ఖద్యోతంబులు ప్రభాతంబును సూచించుచుఁ దమయుష్ణరహితతేజంబును మాయించుచున్నయవి. నేను బోయెదను. కుమారా! నేను బోయెదను. నన్ను మఱవకుము.

అమలుఁడు—ఓదేవతలారా! ఓభూదేవీ! ఇంకెవ్వరిని సంబోధింపను? నరకమును గూడఁ గలుపనా? ఛీ! హృదయమా! తాళుము! ఓనాయవయవములారా! మీరు త్వరలో ముదిమి నొందక ధైర్యముతో నన్ను నిలుపుఁడు—నిన్ను జ్ఞాపకముంచుకొనుమనుచున్నావా? భూతమా! ఛిద్రమైనయీనాబొందెయందు స్మృతియున్నంతవఱకు నిన్ను మఱవను. ఇంతియే కాదు. నాస్మృతిఫలకమునఁ జిన్ననాటనుండియు లిఖింపఁబడియున్నవాని నన్నింటిని దుడిచివైచి పుస్తకములందుఁ జదివిననీతులను, కన్నులతోఁ గాంచినరూపమును, సమస్త విచారములను దుడిచివైచి, యందు నిన్ను మాత్రమే వ్రాసియుంచుకొనువాఁడ. నామస్తిష్కపేటికయందు నీయాజ్ఞ యనునమూల్యరత్న మొక్కటియే కాని యితరమైనయల్పవస్తువు లుండరాదు. నిశ్చయ మిది. దైవసాక్షి. ఓపాపిష్ఠియాఁడుదానా! ఓరితులువా! పాపీ! కులపాంసనా! చండాలుఁడా! ఓపయోముఖవిషకుంభమా! ఏది? పుస్తక మేది? దీనిని వ్రాసికొనవలయును. (కాదు. నామనసున వ్రాసికొందును.)

గీ. శాంతరసమొలుక నగుమోము ♦ సరస వచన
రచనచెలువొందు సజ్జనా ♦ గ్రణులఁబోలె
నగపడుచునుండు మనుజుల ♦ యందుఁగూడ
కూళ లుండగవచ్చును ♦ గుసలయామున.

ఒండుచోట నేనుండినను, ధర్మార్థపురమున మాత్ర మిది నిశ్చయము. ఓరి పితృవ్యా! ఇదిగో! నీవిక్కడ నున్నాఁడవు. గుండెలలో మెలఁగుచున్నాఁడవు. ఆఁ! నామనసున నుంచుకొనవలసినమాట లెవ్వి? "పోయెదను. నన్ను మఱవకుము." అనునవి. నేనట్లు ప్రమాణమును జేసినాఁడను.

( తెరలో )

హారేశుఁడు—రాజా! రాజా!

మారశీలుఁడు—అమలవర్మప్రభూ!

హారేశుఁడు—దేవుఁడాతని రక్షించుఁ గాక!

అమలుఁడు—అట్లే యగుఁగాక!

హారేశుఁడు—ఓహో! మహాప్రభూ!

అమలుఁడు—ఓబాలుఁడా రమ్ము! పక్షీ రమ్ము!

(హారేశమారశీలురు ప్రవేశింతురు.)

మారశీలుఁడు—ఏమిది దేవా!

హారేశుఁడు—విశేషము లేమి రాజా!

అమలుఁడు—ఏమి చెప్పుదును! ఆశ్చర్య మత్యాశ్చర్యము!

హారేశుఁడు—సత్ప్రభూ! సెలవిమ్ము!

అమలుఁడు—చెప్పను. మీరందఱును వెల్లడిచేయుదురు.

హారేశుఁడు—దేవా! అట్లు చెప్పను. ప్రమాణముఁ జేసెదను.

మారశీలుఁడు—నేనును జెప్పను. దేవా!

అమలు—అయిన మీ రేమందురు? మనుష్యుఁ డెన్నఁడైన నిట్టిదానినిఁ గలనైన నెఱుఁగునా? మీరు రహస్యముగ నుంచుదురు గద?

హారేశ, మారశీ—తప్పక యుంచుదుము. దైవసాక్షి.

అమలు—ధర్మార్థదేశమున నున్నదుర్మార్గులలోఁ గుత్సితుఁడు గానివాఁడు లేఁడు.

హారేశు—ఈమాట భూతము వచ్చి చెప్పనక్కఱలేదు.

అమలు—సరే. నీవు చెప్పునది బాగుగనే యున్నది. కాఁబట్టి యనవసరప్రసంగముఁ గట్టిపెట్టి మనము పోవచ్చును. ప్రతివారికి నేదోయొకపని యుండును గనుక యెవరిపనిమీఁదికి వారు పోవచ్చును. మీరు మీయిచ్చవచ్చినట్లు పొండు. నేను నాపనిమీఁదఁ బోయెదను.

హారేశు—దేవా! ఈమాటలు తిరుగుడుపడి భయావహముగ నున్నవి.

అమలు—నామాటలవలన మీకుఁ గోపము వచ్చిన నాకు విచారముగ నున్నది. మనసా విచారముగ నున్నది. ఏమి చేయుదును?

హారేశు—మాకుఁ గోపము లేదు.

అమలు—ఉన్నది. దైవసాక్షిగ మీకుఁ గోపమే వచ్చినది. అందును విశేషముగఁ గూడ వచ్చినది. ఇఁక భూతము సంగతి యంటిరా యది నిష్కపటమైనభూతము. చెప్పెదను వినుము. మాయిద్దఱకును జరిగినదేమో వినఁగోరుచున్నారు గదా! మిత్రులు, బుద్ధిమంతులు, శూరులు నగువీరు నా కొకవర మీయవలయును.

హారేశు—అభ్యంతరమేమి? ఏమది?

అమలు—ఈరేయి మీరు చూచినదాని నెవ్వరికిని జెప్పకుండ నుండవలయును.

హారేశు—అట్లే. చెప్పము దేవా!

అమలు—అనినఁ జాలదు. ప్రమాణముఁ జేయవలయును.

హారేశు—నిశ్చయముగాఁ జెప్పను.

మారశీ—నేనును జెప్పను దేవా.

అమలు—నాకత్తితోఁడే?

మార—మే మిదివఱకే ప్రమాణము చేసియున్నారము.

అమలు—నిశ్చయమని నాకత్తి ముట్టి యొట్టుపెట్టికొనుఁడు.

భూతము—(క్రింద) ప్రమాణము సేయుఁడు.

అమలు—ఆహా! నీవు నట్లే చెప్పుచున్నాఁడవా? నీ వక్కడ నున్నాఁడవా యింకేను? పుణ్యాత్మా! రండు. ఈగుహాలో నున్నదీని మాటలు వినియెదరుగాక. ప్రమాణము చేయుట కంగీకరింపుఁడు.

హారేశు—ఏమని ప్రమాణము చేయుమందువో చెప్పుము.

అమలు—మీరు నేఁడు చూచినదాని నెన్నఁడును వెల్లడింపమని నాకత్తిఁ దాకి యొట్టుపెట్టుకొనుఁడు.

భూతము—(క్రింద) ప్రమాణము చేయుఁడు.

అమలు—మనము మఱియొకచోటికిఁ బోవుదము రండు. ఇక్కడకు రండు. కత్తిపై మరలఁ జేతు లుంపుఁడు. నేఁడు మీరు చూచినదాని నెన్నఁడు వెల్లడింపరాదు. అట్లని నాకత్తిఁదాకి ప్రమాణము చేయుఁడు

భూతము—(క్రింద) ప్రమాణము చేయుఁడు.

అమలు—వృద్ధఘటకమా! బాగుగఁ జెప్పినావు. భూమిలో నింతత్వరగఁ బనిసేయుచున్నాఁడవు. మిత్రులార! ఇంకను గొంచె మిటుజరుగుఁడు.

హారేశు—ఏమీ! విచిత్రము!

అమలుఁడు—కనుకనే దానికి స్వాగత మీయవలయును. హారేశా! నీతర్కశాస్త్రమునఁ జెప్పఁబడినవానికంటె విచిత్రమైనసంగతులు భూమిమీఁదను ఆకాశముమీఁదను గూడ ననేకములుగా నున్నవిసుమా! ఔను గాని యిటురండు. మునుపటివలెఁ గాక నే నెప్పుడైన విపరీతముగ వర్తింతునేని మీరు నన్నుఁ జూచి యీయర్థము లిట్లు వంచియో లేక సరే యనిగాని 'చేయవలయుననినఁ జేయఁగలము' నిగాని "మాకుమాటలాడవలయునని యిష్టమైనయెడల" ననిగాని "అయి యుండవచ్చు" ననిగాని యేమియు నాసంగతి మీకుఁ దెలిసినట్లు నటింపమని ప్రమాణముచేయుఁడు.

భూతము—(క్రింద) ప్రమాణము చేయుఁడు.

అమలుఁడు—శాంతింపుము. మనసు చెదరినభూతమా! శాంతింపుము. (వారు ప్రమాణము చేయుదురు) సరే! మిత్రులార! మిమ్ములను మనఃపూర్వకముగఁ బ్రేమించుచున్నాఁడను. కాని నాకు మీపైనిఁ గలప్రేమను గనఁబరచుటకు నావంటివానికిఁ జేతనైనంతవఱ కేమియు లోపము రానీయను. మనమందఱమును లోనికిఁ బోవుదము రండు. మీ పెదవులు గదపవలదు. ఇది నాప్రార్థన. కాలము చెడివచ్చినది. హా! దైవమా! దీనిఁ జక్కఁబెట్టుటకా! నేను బుట్టినది! రండు పోవుదము.

(అందఱు నిష్క్రమింతురు.)

# అమలవర్మ

## ద్వితీయాంకము.

### ప్రథమరంగము — భానునియింట నొకగది.

ప్రవేశము — భానుఁడు, రేనలుఁడు.

భానుఁడు — రేనలా! వాని కీసొమ్మును బత్రములు నిమ్ము.

రేనల — చిత్తము.

భాను — వాఁడక్కడ నెట్లు ప్రవర్తించుచున్నాఁడో వానిని జూడకమునుపు నీవత్యద్భుతమైన తెలివితేటలతో నితరుల నడిగి తెలిసికొనవలయునుసుమీ రేనలా!

రేనల — అట్లు చేయవలయు నని నేనిదివఱకే యనుకొనుచున్నాఁడను.

భాను — భళాష్. బాగుగాఁ జెప్పినాఁడవు. బహు బాగుగఁ జెప్పినాఁడవు. చూచితివా! ఓయీ, మొట్టమొదట, పారిస్పురమున ధర్మార్కదేశీయు లెవరైన నున్నారా యని యడుగుము. తరువాత వారెవరో, యెట్లుందురో, యెక్కడ నుందురో, వారికాధార మేమో, వారిసహవాస మెవరో వారివ్యయ మెట్టిదో యివి తెలిసికొనుము. తెలిసికొని యీశాఖాచంక్రమణమువలన వారు మనవాని నెఱిఁగియున్న సంగతిఁ గనిపెట్టి తరువాతఁ గ్రమముగఁ బ్రస్తుతాంశమునకు సమీపముగ రా! వాని నెక్కడనో కొంచె మెఱిఁగియున్నట్లు, ఏలాగంటివేని, "వానితండ్రిని, స్నేహితులను, గొందఱిని, గొంతవఱకు వానిని నే నెఱుఁగుదు" నని చెప్పుము. విన్నాఁడవా? రేనలా!

రేనలుఁడు — అయ్యా! బాగుగ విన్నాఁడను.

భానుఁడు — వానిని గొంతవఱ కెఱుఁగుదు ననవలయును గాని బాగుగ నెఱుఁగుదు ననరాదు. మఱియు "వాఁడు నేననుకొన్నవాఁడే యైనయెడల వానిదంతయు విరుద్ధపుధోరణి. వాని కేవేవో దురభ్యాసములున్నట్లున్నవి." యని యీరీతిగ నీచిత్తము వచ్చినన్ని కల్పించి వాని కారోపింపుము. కాని, కొంప తీసి వానికగౌరవము గల్గున దేమియుఁ జెప్పకుసుమీ. ఆవిషయమున జాగ్ర

తగ నుండుము. సాధారణముగఁ జిన్నతనమున స్వతంత్రులయి విశృంఖలము గఁ దిరుగు బాలుర కుండులక్షణములనే చెప్పము.

శేనల—వేఁట మొదలగునవి కావండి ?

బాణు—ఆఁ, అటువంటివే. లేక పానము కుస్తీపట్టుట, ఒట్లు పెట్టుకొనుట, జగడ మాడుట—అంతవఱకుఁ బోవచ్చును. కాని వానికిప్పులను జెప్పుటలో నతి సూక్ష్మముగాను స్వతంత్రముగ విడిచిపెట్టఁబడుటచేత మాత్రమే వచ్చినవిగను యౌవనగర్వసంభవములుగను, అశిక్షితములయిన వారియందుఁ దఱుచు గానవచ్చునవిగను దోఁచునట్లు చెప్పవలయునుసుమీ.

శేనలుఁడు—కాని—అయ్యా !

బాణుఁడు—నీవిట్లు చెప్పుట యెందుకో యెఱుఁగుదువా ?

శేనలుఁడు—అవును. అది యెందులకో సెలవిండు.

బాణుఁడు—ఇదిగో విను. దానికిటు కీది. కావలసినవిషయమును తెలిసికొనుట కీది యొకపన్నగడ. వాడుక చేసినవస్తువు మలినముగురీతి దోషములనుమాత్రమే నాకొడుకున కారోపించి—విన్నావా—నీతో మాటలాడుమనుష్యుఁడు లేక నీవెవరియభిప్రాయమును దెలిసికొనఁగోరుచున్నాఁడవో యాతఁడు నీ వట్టిదోషము లారోపించినపిల్లవాఁడట్టివ్యసనములలో నుండఁగ నెప్పుడైనఁ జూచినయెడల నిట్లు మొదలుపెట్టును. అతఁడు “అయ్యా!” యని గాని లేక “మిత్రుఁడా!” యనిగాని లేదా “ఓపెద్దమనుష్యుఁడా” యనిగాని యేదో. ఆదేశాచారముచొప్పున—

శేనలుఁడు—బాగు. బాగు.

బాణుఁడు—అటుపిమ్మట వాఁడిట్లు చేయును—ఏదో చేయును—ఏమి చెప్పుచున్నాఁడను—ఏదో చెప్పఁబోయి మఱచినాఁడనోయి. ఎక్కడ విడిచిపెట్టినాఁడను మనప్రసంగము ?

శేనలుఁడు—“ఇట్లు మొదలుపెట్టును” అనుచోట—“మిత్రుఁడా” యనిగాని లేదా “ఓపెద్దమనుష్యుఁడా” యనిగాని, యనుచోట విడిచిపెట్టినారు.

బాణుఁడు—ఔను. వాఁడు నీతో నిట్లనును.

“నేనాతని నెఱుఁగుదును. నిన్ననో మొన్ననో చూచినాఁడను. ఆతనికూడ వారువారున్నారు. నీవు చెప్పినట్లు వేఁటాడుచున్నాఁడు. అక్కడఁ ద్రాగుచుండఁగాఁ జూచినాఁడను. ఏదోచుకాణముమీఁదఁ జూచినాఁడను.”

అని చెప్పను. చూచితివా యిప్పుడు. నీవు మొదట వైచినయసత్యపుభూపమువలనఁ గ్రమముగ నిజము బయలుపడును. ఈప్రకారముగ మావంటిలోకానుభవము పరిజ్ఞానముగలిగినయుపాయశాలుర మేవో లేనిపోనికల్లబొల్లిమాటలల్లి యప్రస్తుతప్రసంగమువలనఁ బ్రస్తుతవిషయమును దెలిసికొందుము. ఆలాగే నేను బైనిఁ జెప్పినయుపన్యాసముచేతను, ఉపాయముచేతను నాకొడుకు సంగతి నీవు గనిపెట్టుము. నేను జెప్పినది జ్ఞాపకమున్నదికద.

సేవకుఁడు—జ్ఞాపక మున్నదండి.

భానుఁడు—నీకు శుభ మగుఁగాక. పోయిరమ్ము.

సేవకుఁడు—చిత్తము.

భానుఁడు—వానిసంగతి నీమనసునసే యుంచుకొనుమీ.

సేవకుఁడు—అలాగే నండి.

భానుఁడు—వానిఘోరణిని వాని నుండనిమ్ము.

సేవకుఁడు—సరే. లెండు.

భానుఁడు—నీవు వెళ్లుము.

( నిష్క్రమించును. )

( సుశీల ప్రవేశించును. )

ఏమి సుశీలా! ఏమది?

సుశీల—నాయనా! నాకు భయము వేయుచున్నది.

భాను—ఎందుచేత నమ్మా?

సుశీల—నాయనా! నేను గదిలోఁ గూరుచుండి కుట్టుపనిచేసికొనుచుండఁగ నమలవస్త్ర చొక్కాబొత్తాము లూడిపోయినవి! తలమీఁదికుళ్లాయి లేదు! మేజోడునిండ బురదతోఁ జీలమండపైఁ బడుచున్నది! తాఁదొడిగినచొక్కాయివలెనే మొగము తెల్లగ నున్నది! ఇట్టియాకారముతో జానువు లొండొంటిఁ దాక నతిదీనవదనముతో నరకబాధలను దెల్పుటకు నరకమునుండి విడివడి వచ్చినవానివలె —నాయెదుటికి వచ్చినాఁడు!

భానుఁడు—నీయందలిమోహోన్మాదముచేతనా?

సుశీల—ఏమో నేనెఱుఁగను కాని—అదే యేమోయని నాభయము.

భానుఁడు—ఏమనినాఁడు.

సుశీల—ఏమియు ననలేదు. నాకరముఁ దనకరంబున గదియించి దానినాయందనం

బంటఁబోనిచ్చి తనరెండవచేయి నెత్తుదుట నిడుకొని నామొగము నదేపనిగఁ బొమ్మ వ్రాయువానివలె ఱెప్పవేయక చూచుచుఁ జాలసేపుండి చిట్టచివర నించుక నాచేయి యూడించి తనతలను ముమ్మారు పైకిఁ గ్రిందికి నిట్లాడించి యతిదీనముగను గాఢముగను బెద్దనిట్టూర్పు పుచ్చినాఁడు. దానితోఁ గడుపు పగిలి ప్రాణము పోవునని యనుకొంటిని. ఇట్లు చేసితరువాత నన్ను విడిచిపెట్టెను. తరువాత తల వెనుకకుఁ ద్రిప్పి వెనుకకుఁ జూచుచు ముందునకు నడచుచు గుమ్మము దాఁటువఱకును నేత్రసాహాయ్య మపేక్షింపకయే పోయినాఁడు. చివరవఱకు నావైపునకే చూచుచుఁ బోయినాఁడు.

భానుఁడు—రమ్మా. నాతోడ రమ్మా. రాజుగారికడకుఁ బోవుదము. ఇది కేవలము మోహంపుటున్మాదము.

క. మోహము స్వవ్యాఘాతము
మోహము విపరీతకార్య ♦ మూలంబుగదా
మోహం బప్రతిమానము
మోహంబే యింతచేసెఁ ♦ బో యాతనికిన్.

నాకు విచారము కలుగుచున్నది. నీవీనడుమ వానినేమయిన యప్రియములాడితివా?

సుశీల—తండ్రీ! లేదు కాని నీవు చెప్పినప్రకారము నాఁటనుండియు వానియుత్తరములకు మాఱు వ్రాయుటయు సమావేశమున కవకాశము నిచ్చుటయు మానివైచినదానను.

భానుఁడు—అదిగో! అదియే వానికి మతిఁ బోఁగొట్టినది. నేను వానినిగుఱించి తప్పటూహలోఁ బడిపోయినాఁడను. అతఁడు లాఘవముగఁ బ్రవర్తించి నిన్ను భంగపెట్టునని భయపడితిని గాని నాయనుమాన మనర్థక మైనది.

ఆ. యువల కెల్లు తగిన ♦ యోజన యుండమి
సహజ మల్లె వయసు ♦ చాలఁ జనిన
వృద్ధులకును దూర ♦ దృష్టి మితిని మీఱి
చేటు దెచ్చు నొకట ♦ చోటఁ దనయ.

రమ్మా. రాజుగారిం దర్శింతము. ఇది వారికి నివేదింపవలయును. అతఁడు నిన్ను వలచినాఁడని చెప్పుటకంటెఁ జెప్పక కప్పిపుచ్చుటయే గొప్పతప్పగును

# ఆంధ్రభాషోత్పత్తి.

చదువరులారా! నేను వ్రాయఁబోవువ్యాసము తెలుఁగుభాష యొక్కపుట్టుక యెట్టిది దానివ్యాప్తి యెపుడు కలిగినది మొదలగుసంగతులను మనపండితులయభిప్రాయానుసారముగాను పాశ్చాత్యపండితులయభిప్రాయానుసారముగాను కొంత వ్రాసి పిమ్మట నాయభిప్రాయమును వ్యక్తీకరింతును. నాయభిప్రాయమునందలితప్పులను క్షమింపఁ గోరుచున్నాఁడను.

ఆంధ్రభాష సంస్కృతప్రాకృతముల వికృతి యని కొందఱును ద్రవిడకర్ణాటకములవికృతి యని మఱికొందఱును, ఏతద్భాషాచతుష్టయభిన్న మని మఱికొందఱును పెక్కండ్రుపండితులు పెక్కువిధముల పెక్కుగ్రంథముల వ్రాసిరి. వ్రాయుచున్నారు. వ్రాయఁగలరు. సంభాషణ జేయఁబడునది. భాష యని యందఱిమతమై యున్నది. ప్రస్తుతము 1911 సంవత్సరపుజనభాప్రకారము 11,820,000 పురుషులచేతను 10,723,000 స్త్రీలచేతను మొత్తము రెండుకోట్లుముప్పదియైదు లక్షలనలుబదిమూఁడువేలజనులచే తెనుఁగు తెలుఁగు ఆంధ్రమను భాష వాడఁబడుచున్నది. ఏభాషయైనను తఱచు దేశనామముతో వ్యవహరింపఁబడుట సహజము. త్రిలింగదేశోద్భవము తెలుఁగు తెనుఁగు, అనియు ఆంధ్రజన్య మాంధ్రమనియుఁ గదా మనభాషకు నామములు పెట్టఁబడెను. ఈమనభరతఖండముననే గాక ప్రపంచమునం దెచ్చటనైనను, అనాదిజనుల కొకభాష యుండుటయుఁ బిమ్మటఁ జనువువలననో, బలిమివలననో ప్రవేశించినయన్యదేశీయులభాషావికారములు తత్ప్రదేశభాషలో మిళితమగుటయు స్వదేశభాష నూతనవికా

రము నొందుటయు లోకస్వభావము. కొన్ని చోటులను పైనుండి వచ్చినజనులు స్వదేశవాసులకు లోఁబడవలసిన యెడల స్వగృహమునం దెటుల నుండినను పైవ్యవహారములో తత్ప్రదేశభాషను వాడవలసివచ్చును. చూడుఁడు, పారశీక దేశమును వదలి గుజరాతిదేశమును ప్రవేశించిన మొదటిపారశీలు దెబ్బదివేలమంది తత్కాలరాజాజ్ఞాప్రకారము గుజరాతిభాషనే వాడవలసినవారై స్వభాషను మఱచి నేఁటికిఁ బెక్కువేలపారశీలై గుజరాతిభాషాలంకారులై యున్నారు. అనాదిని హిబ్రూభాషను మాటలాడుయూధులు మళయాళతీరమును బ్రవేశించి మళయాళభాషనే మాటలాడుచున్నారు. అంతవఱకు పోనేల రాజాజ్ఞాప్రకారము నేఁడు మనదేశీయు లాంగ్లేయభాష సమితముగా చదివి మేము తెలుఁగునఁ జెప్పలే మనుస్థితికి రాలేదా! మధ్యపరగణాలలో నుండిన "సిరివంచ" తాలూకాలో నిన్నమొన్నటివఱకు ప్రారంభపాఠశాలలలో తెలుఁగే చెప్పఁబడుచున్నది గాని సుమారునాలుగేండ్ల నుండి ప్రారంభపాఠశాలోపాధ్యాయులు మరాటీనినేర్చుకొని పిల్లలకా భాషను నేర్పుమని ప్రతిపాఠశాలకు (సర్క్యులరు) ప్రకటనపత్రికల నంపి మచ్చుగ్రంథములను గూడ విద్యాశాఖవారు పంపిరని యచటి ప్రారంభపాఠశాలోపాధ్యాయులే యొకరు నాతోఁ జెప్పియున్నారు. ఈప్రకారము సిరివంచతాలూకాలో మరాటీని ప్రారంభించిన యెడల 20 సంవత్సరములలో నచట తెలుఁగుభాష పూర్తిగ నశించు నని నా తలంపు. అచటియాంధ్రభాష నశించకుండ నాంధ్రోద్యమప్రచారకులు ప్రయత్నింతు రని తలంతును. నేఁడింగ్లీషుభాష మనదేశమునం దంతటను వ్యాపించి ఉచ్చారణలోను, భాషలోను వ్రాఁతలోనుకూడ మెల్లగ మార్పును గలిగించినది. ఇటులనే పెక్కుతడవలు మనదేశమునకు విజాతీయసంపర్కముచే భాషాభేదము కలిగినది. అటులఁగ

లిగినసంస్కృత, ప్రాకృత, తమిళ, కన్నడభాషలం జూచి పెక్కండ్రి వియే మూలభాష లని తలంచుచున్నారు. అది సరికాదనుకొనెదను. కారణ మేమనఁగా నేఁడు మనభాషలో నింగ్లీషుపదములు విస్తారముగాఁ గలియుచున్నవి. ఈకలియుటచేతను 30 వ శతాబ్దములో నొకపండితుఁడు భాషను పరిశీలించి దీనియం దాంగ్లేయపదములు విస్తారముగా నున్నవి కాన ఆంగ్లేయభాషాజన్య మాంధ్ర మనవచ్చునా? అపండితుఁ డీసమాధానముగూడ నిచ్చును. ఆంగ్లేయజన్యమాంధ్రమనుటకు నిదర్శనము. ప్రథమాక్షరము సమానమని. అటులనే నేఁడు కొంద ఱాంధ్రముఁ బరిశీలించి చోళులయొక్క కర్ణాటకులయొక్క విస్తార సంపర్కముచే మఁభాషలో నాపదములు పెక్కు చేరుటచే భ్రమంపడి కర్ణాటోద్భవమని కొందఱును తమిళభాషాజన్య మని కొందఱును వ్రాయుచు సమానపదముల నుదాహరించి, ఈపదములచేతనే తెలిసికొనవచ్చు ననుచున్నారు. ఇది పొరపాటని నాతలంపు. ప్రాచీనవైయాకరణియు, ఆంధ్రద్రవిడదేశసంధియం దుండిన కేతనయు అధునాతనవైయాకరణశ్రేష్ఠుఁడును కేవలచెన్నపురినివాసియు నగు చిన్నయసూరియుఁ దదితరప్రసిద్ధవైయాకరణులును, సంస్కృత ప్రాకృతవికృతియే యాంధ్రమనిరి. కాని కర్ణాటవికృతి, ద్రావిడవికృతి యనిచెప్పకపోవుటయే ప్రస్తుతపరిశోధకులదౌర్బల్యనిదర్శనము. మఱియు నధునాతనవైఘుంటికులలోఁ బ్రసిద్ధి నొందిన సీతారామాచార్యులవారు తమశబ్దరత్నాకరపీఠికలో నిటుల వ్రాసియున్నారు. “ప్రాకృతషట్క” సంస్కృతం బట్లె యిదియు నాంధ్రభాషకు మూలముగా నుండుటంబట్టి యింత చెప్పవలసివచ్చెను.

సూ॥ ఆద్యఃప్రకృతిః ప్రకృతిశ్చాద్యే॥ అని శబ్దశాసనుఁడు. కాఁబట్టి యాంధ్రభాషాపరిజ్ఞానము కోరువారికి సంస్కృతప్రాకృతభా

షావరిజ్ఞానము నవశ్యము కావలె నని వ్రాసియున్నారు. ఆగ్రంథము నందే తద్భవ, తత్సమ, దేశ్యములు ప్రాకృతషట్కమునకు సంభవించును గాన ప్రాకృత జన్యభాష యగునెనిమిది భేదములు గలదై యుండెననెను. శబ్దరత్నాకరవాక్యమునకు బలమును గలుగఁజేయుటకో యన నెలకూచిబాలసరస్వతి, తనశబ్దానుశాసనటీకయం దిటుల వ్రాసెను.

సూ॥ ఆద్యఃప్రకృతిః ప్రకృతిశ్చాద్యే త్వేషా తయోర్భవే ద్వికృతిః॥ దీనిముఖ్యతాత్పర్యము కొన్ని తెలుఁగుమాటలు సంస్కృతముననే ప్రత్యేకముగా తద్భవతత్సమము లగును. కొన్ని ప్రాకృతముననే ప్రత్యేకముగాఁ దద్భవతత్సమము లగును. ఎటులన, సముద్రమునకు సంద్రము. చంద్రునకుఁ జందురుఁడు, ఇవి మొదలైనవి. ప్రాకృతమునకైతే సముద్దము చంద్దుడు అని కావలెను. కృష్ణుఁడు మొదలైనవి సంస్కృతమునకే తత్సమములు. లచ్ఛికి లచ్చి, ఖడ్గానకుఁ గగ్గము మొదలైనవి, సంస్కృతమును ముట్టక, ప్రాకృతమునకే తద్భవము లైనవి సిరి, ముట్టి, పోలి మొదలయినవి, ప్రాకృతమునకే తత్సమములు. ఈలాగుననే ప్రాకృతాంతర్గతము లగుశౌరసేన్యాదిభాషలకుఁ బ్రత్యేకముగాఁ దద్భవతత్సమములౌను. సూక్తికి సుద్ది. ద్యూతమునకు జూదము. శౌరసేనతద్భవములు. యక్షులకు జక్కులు. మాగధీతద్భవము. గుణమునకు గొనము పైశాచీతద్భవము. కులమునకుఁ గోలము. చూళికాతద్భవము. స్నిగ్ధమునకు నిద్దము, మూకకు మూఁగ. అపభ్రంశ తద్భవము. ఈలాగుననే తత్సమములను దెలిసికొనవలెను.

పైన వ్రాయఁబడినకారణములవలన మనపూర్వికులు సంస్కృతప్రాకృతవికృతియే యాంధ్రభాష యని దృఢముగా నమ్మచుం

డిరి కాని, తమిళోద్భవమును కర్నాటోద్భవమును ఆంధ్రమునగా తలంపలేదు. ఏభాషయైనను నివసించినజనులచే వచ్చునుగాని, తనంతనది యూడిపడదు. అందువలన మనదేశమునం దనాదినుండిన జనుల భాష యేదియో, అదియే మనప్రాచీనభాష గనుక అనాదినుండిన జనుల నాలోచింతము. అనాది నాంధ్రమని పిలువఁబడుప్రదేశమున భ్రష్టుఁడగుదండుఁడనురాజు దనుజులఁ గిరాతుల బరిపాలించుచుండెను. అగ్నిపర్వతోద్గారలాప్రవాహముచే దండునిమధువంతపట్టనము ధ్వంసముకాఁగా మిగిలినవా రొకసరోవరతీరము జేరి బ్రదికిరనియు వారు చేరినప్రదేశమునకే జనస్థానమను పేరు కలిగెననియు, రామాయణోత్తరకాండము జదివినవారికి విదితము కాఁగలదు. మధువంతపట్టణపౌరులు కిరాతులు, వారే సరోవరతీరముఁ జేరిబ్రదికిరఁట. వారిభాషయే ప్రాచీనాంధ్రభాష. కిరాతులు, దనుజులు. అత్యంతనీచజాతిలోనివారు గాన "అపభ్రంశస్తుచండాలయవనాదిషు యుజ్యతే" అనురసార్ణవసుధాకరవాక్యమువలనను సూ॥ అథాపభ్రంశే అత్యంతనికృష్టచండాలయవనాదిపాత్రప్రయోజ్యే, అను ప్రాకృతమణిదీపసూత్రమువలనను, ఆభీరాంధ్రాదిజాంభాషా మపభ్రంశం ప్రచక్షతే॥ అను షడ్భాషావివరణోక్తివలనను ఆద్యాంధ్రు లపభ్రంశభాషను సంభాషించుచుండి రని స్పష్టమగుచున్నది.

ప్రారంభమునం దీదేశ మగ్నిపర్వతోద్గారముచే బాధిత మాయెననుటకు అచ్ఛదండకారణ్యభాగమనఁబడు భద్రాచలప్రాంతదేశము పెద్దపెద్ద నిప్పరాలును నీలకర్దమము కలదై వేడినీటియూటలు కలదగుటయే సాక్ష్యము. మఱియు 1900 సంవత్సరము జనవరి 17, 18 తేదీలను విశాఖపట్టనముజిల్లాలో రామతీర్థములనుచోట నొకయగ్నికొండ నిదురనుండి మేల్కొనెనని వార్తాపత్రికలలోఁ జదివి యుంటిమి.

అచట నగ్నిపర్వత ముండినది లేనిది విజయనగరవాస్తవ్యులకు విదిత
ము. పైకారణములచే నీయాంధ్రభూభాగ మొకానొకప్పు డగ్నిపర్వ
తబాధిత మైనదనుట స్పష్టము. అగ్నిపర్వతములచే నాశనము నంది
నపిమ్మట నీప్రదేశము తరుగుల్మావృతమై పక్షిమృగవిహీనమై యుం
డెను. ఆకాలముననే యగస్త్యుఁ డిందుఁ బ్రవేశించె నని రామాయ
ణోత్తరకాండలోఁ గలదు. పిమ్మటను ఖరాదినిశాటు లిందు నివసిం
చిరి. వారాదిని యక్షులతో సంబంధము కలవారై హిమవత్ప్రాంత
దేశమునుండి లంకం బ్రవేశించిరి. వారిభాష పైశాచి. వారిని రాము
డు వధించినను, వంశనాశము కాకుండుటకో యనునటుల రావణుఁ
డెనమండ్రురాక్షసుల జనస్థానమం దుండనియోగించినటుల రామా
యణారణ్యకాండములోఁ గలదు. వారేమయినదియు రామాయణ
మునఁ గానరాదు. కాని, వారు రావణవధానంతరమిందు వృద్ధినొంది
రనవచ్చును. ఖరాదులకంటెఁ గొంతముందుగా వాలిసుగ్రీవాదివానర
(వికల్పనర) నికాయ మాదండకారణ్యనైఋతిభాగమున నివసించి
యుండెను. వారితోఁబాటు నర్మదాదినదులను దాటి మతంగాదులు
కూడ ఋశ్యమూకనివాసులై యుండిరి. వీరిది పైశాచీచూళిక యను
భాష. దానివలననే కన్నడము మొదలగుభాషలు పుట్టిన వనవచ్చు
ను. ఆకాలముననే, కబంధవిరాధజటాయ్వాదిగంధర్వగరుడాదివంశజు
లీదేశమునం దచ్చటచ్చట నివాసములఁ జేసికొనుచుండిరి. వీరిది ప్రా
కృతభాష. కింనర, కింపురుష, వానరశబ్దము లొకయర్థమునే బోధిం
చు ననియు, వీరు జాతిభ్రష్టు లగువారో వికృతమనుష్యులో యైయుం
దు రని యొకపండితుఁడు నలువదిసంవత్సరములక్రిత మొకగ్రంథము
ను రామాయణముపైఁ జర్చించుచు వ్రాసియుండెను. ఆవాద మిచట
ననావశ్యక మని వదలుచున్నాఁడను. పైకారణములచే రామునినాఁ

డీదేశమునం దపభ్రంశము పైశాచీద్వితీయము ప్రాకృతము మాటలాడఁబడుచుండెను. అప్పటికి దేశమునకు ద్రవిడమని కాని, యాంధ్రమని కాని పేరులేక దండకారణ్యమను పేరుమాత్రము కలదై యుండెను. అగస్త్యాదు లాకాలమునందే యిచటను వ్యాపించి సంస్కృతమును వ్యాపింపఁజేయుచుండిరి. ఆంధ్రమను పేరెప్పుడువచ్చెనో విచారింతము. ఖరాదినిశాటులచేతఁగాని, దండాదులచేతఁగాని, వానరులచేఁగాని యీదేశమున కాంధ్రమను పేరు రాక, విశ్వామిత్రసంతతియగునాంధ్రులయొక్క పలువిధములగు రాకలచేతనే వారిబాహుళ్యముచేతనే యీదేశమున కాంధ్రమను పేరు కలిగెను. ఐతిరేయబ్రాహ్మణోదితు లగు వైశ్వామిత్రాంధ్రులు నీచులై మొదటను గంగాతీరవాసులుగానే యుండిరి. వారనార్యులు వారే కాదు. విశ్వామిత్రుఁడనార్యుఁడు. విశ్వామిత్రుఁడు రామునితోఁ దనవృత్తాంతము జెప్పినప్పుడు తనవంశము సూర్యచంద్రవంశములలో నొకదానినిగాఁ జెప్పక క్రిందివిధముగా జెప్పెను. తనప్రపితామహుఁడు బ్రహ్మకారణమువలనఁ గలిగె ననియు, నతఁడు కుశుఁడనియు, నాతనికిఁ గుశాంబ, కుశనాభ, వసు, ఆధూర్త, రజస్సులనువారు కలిగి రనియుఁ దనతాత యగుకుశాంబునికి గాధి, యాతనివలనఁ దానుఁ గలిగితి ననియుఁ గుశాంబుఁడే తనపేరుతోఁ గౌశాంబిని గట్టించెననియు కౌశాంబిలోనే తాను రాజ్యముఁ జేసితి ననియుఁ జెప్పెను. వసువు గిరివ్రజపురిని నిర్మించి చేదిమగధదేశములఁ బాలించెనఁట. ఇట్లు రామాయణబాలకాండములోఁ గలదు. పైకథను గొంతవఱకు భాగవతనవమస్కంధము దృఢపఱచుచు వసుపౌత్రుఁడు జరాసంధుఁడనియు విశ్వామిత్రవృద్ధప్రపితామహుఁడు అజకుఁడను రాజనియు స్పష్టము చేయుచున్నది. ఇట్లనే బ్రహ్మాండవిష్ణుపురాణములుకూడ చెప్పుచున్నవి. అజకశబ్ద

ములోని అజపదము బ్రహ్మపరముగా రామాయణములో గ్రహింపఁ బడెనని తలంతును. వసువు, చేదిమగధాదిదేశములఁ దనకొమరుల కిచ్చినటుల భారతాదిపర్వమునఁగూడ కలదు. పైకారణముల నాలోచింప విశ్వామిత్రవంశీకు లందఱు నాదిని ప్రాచ్యభరతఖండవాసులుగాఁ దలంపఁబడుచున్నారు. ఋగ్వేదములో ననార్యుఁడుగా వర్ణింపఁబడినకుయవుఁడు, కుశుఁడేమో, ప్రాచీనమాగధశూరసేనభాషలను శోధింపవలసి యున్నది. గిరివ్రజము మగధ రాజధాని. మగధదేశములోఁ గొంతభాగమునకుఁ గీకటమను పే రుండినటుల భాగవతప్రథమస్కంధవ్యాఖ్యానమునందుఁ గలదు. మాగధాఃకీకటామతాః, అని నిఘంటునందుఁ గలదు. దీనితూర్పుభాగమునఁ బుండ్రదేశ ముండెను. దానికిఁ దూర్పునం దంగదేశ ముండెను. కౌశాంబికి దక్షిణమున నవంతి (మాళవము). దానికిఁ బశ్చిమమున సౌరాష్ట్రము (గుజరాతి). వీనికి దక్షిణమునఁ జేదికళింగాదిదక్షిణాపథములోనిదేశము లుండెను. పైని వ్రాయఁబడినదేశములలో నార్యుఁడు ప్రవేశించిన స్వదేశముం బ్రవేశించినపిమ్మటను బ్రాయశ్చిత్తము జేయించుకొని పునస్తోమమను యజ్ఞమును జేయవలెనని బోధాయనాదిస్మృతులు చెప్పుచున్నవి. అట్టియనార్యదేశప్రభువుల వంశస్థుఁడగువిశ్వామిత్రుఁడును నాతనిసంతతివారు ననార్యు లగుట స్పష్టము. పురాణములలో ననేకులు క్షత్రియులు బ్రాహ్మణులయినటుల గలదు అటులుండ విశ్వామిత్రబ్రాహ్మణ్యమున కేల వసిష్ఠుఁ డంతయడ్డుపడవలసివచ్చెను. ఈకలహమందుకొఱకు గాక ఆర్యానార్యశ్రేష్ఠత్వనిరూపణకొఱకే కలిగెనని రూఢిగఁ జెప్పవచ్చును. అట్టియనార్యుఁ డగువిశ్వామిత్రుఁడు కౌశాంబిలో రాజ్యము జేసెను. ఈకౌశాంబిని క్రీ॥ పూ॥ 12 వశతాబ్దములోఁ బాండవవంశజుఁ డగునిచక్షుఁ డేలెను.

## సప్తమాధ్యాయము.

( పెదపరము. )

పురుషసింహుఁడు చంద్రశేఖరరావుగారును వీధియరుగుమీఁద నుండి లేచి లోనికి వెళ్లి "యమ్మా!" యని యొకరును "ఏమే" యని యొకరును బిలిచిరి.

వేత్రవతి వచ్చి లోపలిగది కావలఁ గూరుచుండెను. సావిత్రి యాగడప కీవలచావడిలో నిలువఁబడి చంద్రశేఖరరావుగారు కూర్చుండుమనవీధిగుమ్మముతలు పోరగ వైచి తానును నిలువఁబడినచోట నే కూరుచున్నది. అమ్మాయి లేరని యడుగఁ బెఱటిలో నిద్దఱును బూలమొక్కలు చూచుచున్నారని చెప్పినది.

అంతఁ బురుషసింహుఁడు వారిసంభాషణమునకిట్లు త్రోవఁ దీసెను.

పు—అమ్మా! మామగారు రవ్వాడే వెడలఁ దొందఱపడుచున్నారే?

వే—ఏమిరా! తమ్ముఁడూ! అంత తొందర యేమి? ఈవేళ కిఁక వెళ్లేవేళ దాఁటినది. రేపు వెళ్లరాదు. వెళ్లవచ్చును లే! ఏమో ముండమోసి యీలాగునఁ బడియున్నాను కదా (అని కంటఁ దడి వెట్టును.)

చం—అది కాదే! అక్కయ్యా! ఇంటియొద్ద పనితొందర లెట్లుండునో మీకుఁ దెలియదు. తీఱుఁబడివాఁడనై యున్న బావగారు పోకపూర్వమే వచ్చి యాయనను చూచుభాగ్యము పడసియుండనా? ఏడువ కింకెందుకని (యూరడించెను).

సా.—ఆలాగు గాదు వదినా! ఇంట రెండవకుఱ్ఱవానికిఁ గొంచె మీమధ్య నలతగఁ గూడ నుంటూయున్నది. ఏలాగు నున్నదో యేమిటో గాని (యని మెల్లగ ననెను).

వే.—ఇంటి కిప్పుడు మీ పెద్దమ్మాయిని బురిటికిఁ దీసికొనివచ్చినారని విన్నాను. రెండవయమ్మాయిగూడ నిప్పు డిక్కడే యున్నదనుకొందును. పోనీ వదినా! మీరైనా యుండండి. తమ్ముని కుండడానికి వీలులేకపోతే. ఏమో! ఒంటిదానను గదా! (అని తలవంచుకొనియెను).

చం.—అక్కయ్యా! పోనీ! నీవు పిల్లాకూడా కాకినాడ వచ్చి మాతోడనే యుండరాదూ? పురుషసింహుఁ డుండడానికిఁ బరీక్షలని యుత్తర మిప్పుడే వచ్చినది. అతఁడుగూడ మాతోడనే రావలసి యుండునేమో? (అని పురుషసింహునివైపునకుఁ జూచెను.)

పు.—అమ్మా! ఇప్పుడే నాస్నేహితుఁడు ముందువారము బరీక్షలని వ్రాసియున్నాఁడు. పోనీ! మనమందఱము వెళ్లి యక్కడే యుందామే. (అని సవినయముగఁ బలికెను.)

వే.—(మోము గంటువడ) అబ్బాయీ! నీకు మంచీచెడ్డ తెలియ దూఱుకో. ఏలాగున వెళ్లెద నందువురా? కొంపాగోడు విడిచిపెట్టి—తండ్రి పోయినదినములు వెళ్లలేదు. నీమామగా రనడానికి నీవు చెప్పడానికి (అని కసరెను).

చం.—ఏమో! యీయేడు చదివితే కృతార్థుఁ డగునని నమ్మక మతని కున్నదికాఁబట్టి చదువన్న యుత్సాహముఁ గలవాఁడు కాఁబట్టి యిట్లన్నాడే! చదువుపై నుత్సాహము లేనివా ళ్లెందరు లేరు? ఇంతకుఁ గరిణీకము గుమాస్తా చూచుచుండును. (అని సర్దిచెప్పినట్లు చెప్పెను.)

వే—చదువు కేమిలే. తమ్ముడూ! ఆదిలోఁ దండ్రి నేనూ వద్దే యన్నాము. ఏమో! మీయింటనుండి చదువుకుంటూయుంటాఁ డు కదా యని యుంచితిమి. ఇఁక నక్కడ నుండుటకు వీలగునా? (అని భావగర్భితముగా నాడెను.)

సా—(గ్రహింపక) వదినా! యెందు కుండుటకు వీలుండదు. మాయమ్మాయి యంతగడుసుది కాదులే? (అని యల్లుఁడు దలవంచుకొని బలికెను.)

వే—(గడపపై నక్కి వేళ్లు వ్రాయుచు మాట సాగదీసి మీయమ్మాయీ కాదు మాయబ్బాయీ కాదు. ఇద్దఱిలో నెవరు గడుసువారైనను బాగానే యుండును. ఏమో! ఆమధ్య వంటపూటింటికి వెళ్లియుండరాదాయని మావానిని మీవంటలక్క సీతమ్మెమో యన్నదఁట కాదా! ఆమాటమీద మావాఁడు నాలుగుసార్లు వంటపూటిమెతుకులు తిన్నాడఁట కాదా!

సా—(తనలో లోపలకుళ్లు వేఱని యనుకొని ప్రకాశముగా) ఆమా టెవరన్నారమ్మా నీతో! పిచ్చిముండ సీతమ్మ యందేమోకాని యితఁడు వెళ్లనిదే. ఎదుటనే యున్నాఁ డతని నడుగరాదూ! (అని పెదవి విఱిచెను.)

వే—అన్నమాట నిజమేకదా! ఎటువచ్చి సిగ్గుమాలినమావాఁడు వెళ్లక మీయింటనే యున్నాఁడు. ఏమో! పెఱుఁగమ్మకొనే వెంకయ్యగారిబుల్లెమ్మ చెప్పగా విన్నాను. నా కెవరు చెప్పవారలివి యన్నియు. అయినా మీకు కష్టమే యంతమంది యుంటే. ఇంతకు వానితండ్రి పోయినతరువాత కరిణీకము చూచుకొనుచు నిక్కడుండక వల్లకాదు. చదువు చదువెందుకు? ఇప్పుడు మాత్రము తుదనెగ్గించునా యేమి పెద్దమ్మ యని మిన్నకుండెను.

చం——(గొంతుసవరించుకొని) అక్కయ్యా! నీకు పంపించవలె నని లేకపోతే బావగారు పోవుటచేఁ బంపించుటకు వీలులేదని చెప్పు కాని లేనిపోనినిందారోపణమును మాత్రము మామీఁదఁ బెట్టకుము. సీతమ్మనుండ నప్పుడే మందలించి మఱి యెప్పు డట్టి వనకుండఁ జే సితిని. నే నేమి తెలియనిమూర్ఖుఁడ ననుకొంటివా? అతఁడు నీకొడు కే గాని నా కల్లుఁడు కాఁడా? (అని మూఁఉకంఠమున నుడివెను.)

వే——ని న్నెందు కంటాను రామూర్ఖుఁడ వని? మీరెండవయ ల్లుఁడు మావాఁడు మీయింట్లో నున్నప్పుడు వీనిని పల్లెటూరివాఁడని చదువురానివాఁడని తెలియదని వదినెగారూ అత్తగారూ కూడా ఆక్షే పించువారఁట కాదూ? (అని పూర్వసందర్భానుసారమున నెత్తిపొడి చెను.

పు——(అసహ్యాభావము తేటపడ) ఎందుకే యవియన్నియు ని ప్పుడు——ఎప్పటివో గొడవలు పైకిఁ దెచ్చుచుంటివని తల్లి నేమైన యనలేక యనెను.

సా——(ఆపుకొనలేక పురుషసింహుదిక్కు మొగంబై) ఏమో యి! పురుషసింహో! నే నన్నానా? (అని వేత్రవతిదిక్కు మొగంబై) కుఱ్ఱవాళ్లు వదినా తెలియక వారలలో వారలు వేళాకోళము చేసికొ నేవారు. అప్పుడప్పు డవియేమి వేళాకోళములురా యని నేను కూక లువేయుదానను——ఏమి కల్పనమ్మా. ఎవరన్నారమ్మా మీతో. ఆ వ్వా (యని నోరుఁ జేతితో మూసికొనెను)

చం——ఊఁఱకొనవే గోలచెయ్యకు! పెద్దరాద్ధాంతసిద్ధాంతము లు (అని భార్యను గోపపడి) సోదరితో "ఏదో! చెప్పుమక్కయ్యా! నీయభిప్రాయము" అని మాటతునుక విఱిచి యడిగినట్లడిగెను.

వే——"నాయభిప్రాయ మేమున్నది? రెండుదినము లుండి వె

ళ్లమని" యని మెల్లన ననియెను.

చం—మే ముండుటకు వీలులేదు. ఆమాట ముందే చెప్పితిని. పురుషసింహుని పంపింతువా? యిప్పుడు.

వే—ఇప్పు డేలాగు పంపించనురా?

చం—పోనీ! తరువాతనో?

వే—చూడవచ్చునులే.

సా—ఆలాగుననైన బండి చూడండి మనము ప్రయాణమగుదము.

పు—తొందరపడకండి అత్తా! అమ్మన్నదని యేమి యనుకోకండి. కష్టములో నున్నయామె.

సా—అమ్మాయీ! చంద్రా! నీచీర యారినదేమో చూచుకోయని కూతురిని బిలిచెను.

వే—"పిల్లనుగూడా తీసికొని వెళ్లెదరా? దానినైన రెండునాళ్లు కాసంత చేఁదోడు వాఁదోడుగా నుంచఁగూడదా?" అని తల్లి పిలువునఁ జీరకుచ్చెలు పోసికొని పెట్టెపైఁ బెట్టితినుచుఁ బెఱటిలో నుండి వసారా నెక్కుచు వచ్చినకోడలిని జేరఁదీసికొని దగ్గఱఁగూరుచుండఁబెట్టుకొని చెదరినముంగురులను దిద్దఁదొడఁగెను.

సా—ఎందుకమ్మా! ఇంకను గార్యముచేయలే దేమిలేదు. ఇప్పటినుంచి యుంచడము.

వే—ఏమి? యుంచకూడదా? కార్యము చేయకపోయినమాత్రి మిది యేమిటమ్మా? పరాయియిల్లా? మేనత్తను, అత్తను. ఏమిరా! తమ్ముఁడూ! (అని తమ్ము నడిగెను.)

చం—(ఒకవిధమైన సమ్మతి యిడుచు) పోనీ! అక్కయ్యా! నీ కుంచుకొనవలెననియుంటే దాని నుంచుకో. మే మిద్దరము మాత్ర

హా రాత్రి నెలపొడిచినతోడనే బయలుదేరి వెడలవలెను.

అని లేవఁ దక్కినవారును లేచిరి. సావిత్రిమో మొకయింత చుఱచుఱలాడుచుండెను. పురుషసింహునిమోమున విన్నబాటు తోచెను. వేత్రవతి తలుపు గట్టిగ వైచెను. పురుషసింహుని చెలియలు నవ్వుచు "వదినా" యనిపిలుచుచు నింటిలోనికి వచ్చి, వీరిమొగంబులు చూచి ముగ్ధయయ్యె.

సాయంకాలము పడియెను. రాత్రి చీఁకటిక్రమ్మి నెలపొడిచెను. చంద్రశేఖరరావుగా రొక్కఁడును మాఁగక భార్యఁ దోండఁ బెట్టి సుఖమప్పుడు దుఃఖమప్పుడు దీనితీ రొక్కటియే యని లోపల సోదరిని దూషించుకొనుచు వెళ్లుచుంటినని పైకి నామెతోఁ జెప్పి, కూతురి నుండుమని, భార్యచేఁ గూడ నొప్పఁజెప్పించి యామెతోఁ గూడ బండినెక్కి పురుషసింహుఁడు రెండడుగులు సాగనంపఁ గోట పాడు విడిచి చనియెను,

## అష్టమాధ్యాయము.

( కుటుంబగాథ. )

ఎవ్వరైన నొక్కమాటఁ దనకు మనసు నొచ్చునట్లు గ నని రా, యమాట్ల వేయిజన్మములకైన వేత్రవతి మఱువనేరదు. తన యిష్టము చెల్లవలెను. పరులు తనయిచ్చ మెలఁగవలయును. అట్లున్నవారినే నెత్తిపైఁ బెట్టుకొనును. అది తప్పెనా వారిని జిల్లగవ్వకైనఁ గొఱఁగానివారిగాఁ దృణీకరించును. భర్త బ్రదికియున్నన్నినాళ్లును నాయన నొకచోఁ గూరుచుండఁ బెట్టి తాన సర్వమును జక్కఁబెట్టు

చుండెడిది. ఈవిషయమున నాపెం బోలె సంపూర్ణస్వాతంత్ర్య మను
భవించినవార లొరులుండరు. దాని కింకను బెక్కుకారణంబులు గ
లవు. వేత్రవతి నిచ్చుసరికి వేత్రవతిభర్తకు మూఁడవవివాహము.
ఆయునకు వెనుకటి రెండుసంబంధములవల్లను సంతానముగాని సౌఖ్య
ముగాని లేకపోయెను. మొదటిభార్య కాపురమునకు వచ్చినకొలఁది
కాలమునకే చనిపోయెను. రెండవభార్య యేడెనిమిదేండ్లు కాపురము
చేసినదైనను బ్రదికియుండినయన్నినాళ్లును రోగములపుట్టయై యెల్ల
ప్పుడును మూల్గుచు ముక్కుచు నుండెడిది. ఆపె యున్నప్పుడత్తగా
రుకూడ నుండెను. కొడుకునకుఁ గోడలునకుఁ దనశక్తికొలఁది వండి
పెట్టుచు నెప్పుడు తన్ను భగవంతుఁడు గట్టెక్కించునా యని యో
జించుచుండి తుద కాకోడలు గతించుట చూచి పుట్టెడుదుఃఖముతో
నాముదుసలితల్లి కాలముఁ జేసెను, ఆయన మిక్కిలి యమాయకుఁడు.
సర్వము కర్మానుభవమని, పూర్వజన్మసంప్రాప్త మని, దైవతంత్ర
మని భగవంతుని దలంచుకొనుచు నేప్రహ్లాదచరిత్రనో, యేకుచేలో
పాఖ్యానమునో, పఠించుకొనుచు నొకచోఁ గూర్చుండువాఁడు. కాని
ధనమున్నది. మంచికుటుంబికుఁడు. తిరిగి వివాహము కాకపోవునా?
ఆయన మూఁడవమాఱు వివాహముఁ జేసికొని మిక్కిలి యనురాగ
మునఁ జూచుచు, నాపె యెట్లు చెప్పిన నట్లు వర్తించువాఁడు. ఆపె
వలన నాయనకు దైవానుగ్రహమున నొకకొడుకు నొకకూతురును
గూడఁ గలిగిరి. ఆయీకారణంబుల నన్నింటివల్లను వేత్రవతి కాపుర
మునకు వచ్చిననాటఁగోలె సంపూర్ణస్వాతంత్ర్యము ననుభవించుచున్న
దనిన నాశ్చర్యమేమి? స్వాతంత్ర్యమని చెప్పి భర్తను దూలనాడు
నది కాదు. ఆయునకు వేళపట్టున భోజనమిడి యాయనసదుపాయము
లఁ జక్కఁ జూచుచుండెడిది. కాని నాయనను దనమాట కడ్డు చెప్ప

నిచ్చెడిది కాదు. ఇంక నా కేటికంతయు దానిదే దానిపిల్లలదే యని యామనకొంత నిస్పృహావిలాసముతో నాపెను గూడి కాలము వెళ్లఁబుచ్చెను.

వేత్రవతి స్వాతంత్ర్య మొక్కభర్తవిషయమయితే కాక తక్కినవారివిషయమైకూడ నంతియే. కొడుకుగాని కూతురుగాని తన యనుజ్ఞలఁ దప్పిరా తాను మండిపడుచుండును. చుట్టుపక్కలఁ గలకమ్మయిల్లాండ్రెల్లను నామె నమ్మగారమ్మగారని మంచిచేసికొన జూతురే కాని యామెతో మఱియొకతీరున నుండ నేరరు. గ్రామభటులామెకు గడగడ వడంకుచుందురు. ఇట్టిస్వభావప్రసిద్ధురాలయ్యును నితరవిషయముల నాపె మిక్కిలి యుత్తమురాలును యుక్తాయుక్తవిచక్షణపరురాలును ననువాడుక. సమయాసమయము లెఱుఁగనిది కాదు. అయినప్పటికిఁ బరామర్శ సేయవచ్చినతమ్ముని తమ్మునిభార్యను, రవ్వపెట్టి మఱియుఁ బంపినదే? ఊరక యట్లు చేయునా? దానికెల్ల నట్టడుగున నగాధమైనగాథ యొకటి యుండవలయును.

ఆదిని వేత్రవతికిని జంద్రశేఖరరావుగారికిని మిక్కిలి కలిసికట్టు తనమే కాని పురుషసింహుఁడు పుట్టి పెఱిగి యతని కుపనయన మయిననాటినుండియు వారిరువురకు మనస్పర్ధ లంకురించినవి.

పురుషసింహునియుపనయన మతనిపదియవయేట జఱిగినది. అప్పుడాయుపనయనమునకుఁ జంద్రశేఖరరావుగారును నాయనభార్యయు పిల్లలును వచ్చిరి. వారి కప్పటికి కూతుళ్లు నలుగురును గలిగిరి. పెద్దపిల్లకుఁ బెండ్లియయినది. ఇఁక నప్పటికి రెండుమూఁడేండ్లలోఁ బెండ్లి కందివచ్చునట్టుగ నెదుగుచున్న యెనిమిదియేండ్ల రెండవకుమార్తెయు, నారేండ్ల మూఁడవకుమార్తెయుఁ గలరు. నాలుగవపిల్ల యొడపిల్ల.

ఉపనయనపుదినములలోఁ జంద్రశేఖరరావుగారు పురుషసింహునిఁ జూచి మిక్కిలిసంతోషించి తనకుమార్తెలిరువురిలో నొక్కతె నిచ్చి వివాహముచేసిన బాగుగ నుండునని యూహించెను. ఆయూహ నాయన వెల్లడిపఱుపకమునుపే పేరంటమునకును భోజనమునకును వచ్చినముత్తైదువులసంభాషణమువల్లను హెచ్చుతకవల్లను రెండవపిల్లను—ఆపిల్ల పేరు 'సరస'—సరస నిత్తునని సావిత్రి తనవదినెగారిచేతిలోఁ జేయివైచినది. తరువాతఁ దద్వృత్తాంతము చంద్రశేఖరరావుగారును విని వల్లెయని యియ్యకొనిరి. కాని యింటికిఁ దిఱిగి చనిన పిదప సంవత్సరమున్నర రెండుసంవత్సరములకు సరసకు మఱియొక సంబంధము వచ్చినది. ఆపిల్లవాఁడు ప్రవేశపరీక్షను గృతార్థుఁడై కళాశాలలో నావత్సరమునసే చదువఁ బ్రారంభించెను. ఆపిల్లవాఁడు స్వయముగఁ దానుజంద్రశేఖరరావుగారియింటికి మునుముందుగ వచ్చి సరసను జూచి వలచి పెండ్లియాడ నిశ్చయించినవాఁ డగుటచే నంత యెక్కుడుకట్నము నీయవలసినదని యడుగలేదు. అటువంటి సంబంధము పోఁగొట్టనా యని చంద్రశేఖరరావుగా రాలోచించి తనయప్పగారికిఁ జేసినవాగ్దానము గూర్చి భార్యకు జ్ఞాపకము చేసెను.

దాన సావిత్రియు అంత యాలోచన యేల పురుషసింహునకు మనసరసకు నీడుగాదు. అతనికి మనచంద్రస్మిత—అనఁగామూఁడవపిల్ల—నిచ్చిన బాగుగ నుండును. ఆ ట్లీయవచ్చును. ఇద్దఱకు నొక్కసారి పెండ్లిండ్లు సేయవచ్చుననియు సమంజసముగ నుడివెను. మఱియుఁ జిన్నపిల్లను జేసికొన్న యెడలఁ బురుషసింహుని మనయింటఁ బెట్టుకొని చదువుచెప్పింతుమని కూడ సన్నగాఁతో మన మన్న యెడల మీయప్పగా రేమందురో మాయన్నగా రొప్పుకొందు రని నవ్వుచు హాస్యగఁ బల్కెను. చంద్రశేఖరరావుగారును 'చదువున

కేమి లేవే? మేనల్లుఁ డిప్పుడు మాత్ర ముంచుకొనఁగూడదా? అయి నఁ గనుఁగొనవలసియుండునని యటుసరస పెండ్లివారు మాటనిమ్మని తొందరపెట్టుటచేఁ దక్షణము మనిషి కుత్తరమిచ్చి వేత్రవతిని వేత్రవతి పెనిమిటిని రప్పించిరి. సహజముగ వేత్రవతి వారిమార్పున కంగీకరింప లేదు. చంద్రస్మితకంటె నరస కొంచెము చురుకుగలపిల్ల యనియు, ముఖలక్షణములయందు నయమనియు నామె నమ్మకము. చంద్రశేఖరరావుగారిని సావిత్రిని నేమాత్రము మిగల్చక యనవలసినవెల్ల వేత్రవతి యప్పుడే యనెను. కాని పెనిమిటి యామె నాపి సమస్తము తనమీఁదఁ బెట్టుకొని “ఇరువురు నాడపిల్లలే, ఇరువురును సమానమైన మేనగోడండ్రే, ఎవ్వరైన నేమి దానివెట్టి యని” స్థిరపరచి చంద్రస్మితనే పురుషసింహునకుఁ జేకొనెను.

పైపట్టీలో ' అ ' యనుసంకేతము గలిగినసున్నము విశాఖపట్టనముజిల్లాలోనిదియును ' ఆ ' యనుసంకేతము గలిగినసున్నము కృష్ణాజిల్లా దివితాలూకాలోనిదియును ' ఇ ' సున్నము చెన్నపట్టనములోనిదియును, ' ఈ ' సున్నము నాగవల్లియన్వేషణస్థలమున నుండునదియునై యున్నది. ' ఇ ' సున్నము యొక్కవయస్సు 300 దినము లైనను సుర్కీపాలెక్కువగుటచేతను ' అ, ఆ ' సున్నములకంటె బలవత్తరమై యున్నది.

సున్నము నెంతబాగుగ నూరిన నంత మంచిది. గానుగయందాడబడినసున్నము దంపినసున్నముకన్న సాధారణముగ నీకారణముచేతనే బలవత్తరముగ నుండును. ఇరువదియడుగు లక్షముగలిగినగానుగయందు 60 మొదలు 80 చుట్లవఱకు రాతిని దిప్పవలయును. వారుణపుసున్నములను సుర్కీసున్నముల నాడినతరువాత 48 గంటలకాలములోపల నుపయోగింపవలయును. సున్నమును ఘనీభవించుటకుఁ బూర్వమే యుపయోగింపవలయును. కొంచము గట్టిబడినసున్నము నుపయోగించిన నది క్రొత్తసున్నమువలె నెక్కుడుకాఠిన్యమును జెందజాలదు.

## సీ మెం టు.

సామాన్యపుగచ్చుసున్నముకంటె సీమెంటు బలవత్తరమని సర్వసాధారణముగఁ దెలిసినవిషయమే. సీమెంటు నీటియందు గట్టిపడుస్వభావము కలది గావున వారుణపుసున్నములలో జేరినదే. వారుణపుసున్నమునకును వారుణపుసీమెంటునకును భేద మేమనిన వారుణపుసున్నము స్వతస్సిద్ధములగుసున్నపుతాలనుండి చేయఁబడుచున్నది. అది సీమెంటువలె గాక మన్ను సున్నముల సమయోచితభాగసమ్మేళనమున నేర్పడుచున్నది. ఈదిగువనుదహరింపఁబడినపట్టీలో స్వచ్ఛ

పుసున్నము, వారుణపుసున్నము, వారుణపుసీమెంటు. ఈమూడుపదార్థములందు రసాయనమిశ్రములుగ నుండెడిఖటికామ్లము. (Cao)యొక్కయు, శైలతము (Silicates) ములనగా మంటియొక్కయు పాళ్లు నూటికెంతయని దృగ్గోచరముగఁ దెలియఁజేయఁబడియున్నది.

| సున్నముయొక్క జాతి. | | సున్నపుపాలు నూటికి. | మంటిపాలు నూటికి. |
|---|---|---|---|
| వారుణపుసున్నము మొదటిరకం | ... | 90 | 10 |
| డిటో. రెండవరకం | ... | 85 | 15 |
| డిటో. మూడవరకం | ... | 75 | 25 |
| వారుణాపుసీమెంటు మొదటిరకం | ... | 60 | 40 |
| డిటో. రెండవరకం | ... | 50 | 50 |
| డిటో. మూడవరకం | ... | 65 | 35 |
| స్వచ్ఛపుసున్నము | ... | 100 | 0 |

పైపటము సున్నముయొక్కయు, మన్నుయొక్కయు, పాళ్లను తెలియఁజేయును. హరశోఠమను (gypsum) నొక సున్నపువిశేషము కలదు.ఇది ఖటికగంధకతము (calcium sulphate) ఈరసాయనమిశ్రమముగలిగినశిలలను చూర్ణముఁజేసి యాచూర్ణము గాల్చుటచే నిదియలవడును. శిలయందు స్వతస్సిద్ధముగ నుండుజలమొకింతయంతరించుటంజేసి యావదార్థము సున్నమగుచున్నది. సీ

టికి నీచూర్ణమునకును రసాయనానురాగము బలీయము. అందువలన హారశోరభస్మమును నీటితో గలిపిన నది బహుత్వరితముగ ఘనీభవించును. ఘనీభవించినహారశోరము బహుసులభముగ నీటియందు గరఁగును. ఇక్కారణముంబట్టి హారశోరసున్నమును గృహబాహ్యప్రదేశములందు (for out door work) పయోగింపఁజనదు. వాతావరణముచే రసాయనరీతిచే మార్పుఁబడి శీఘ్రముగఁ జెడిపోవును. కొన్ని సమయములందు గృహాంతరపుఁబనులకుగాను (internal work)సున్నముతో నీహారశోరమును జేర్చెదరు. 4 లేక 5 సున్నపుపాళ్లకు నొక పాలు హారశోరమును జేర్పనగు. హారశోరమును పటికను జేర్చి యింటిలోపలిపనులకు నుపయోగించెదరు. ఈదేశమునందు హారశోరము గృహనిర్మాణముం దుపయోగింపఁబడుట లేదు. సున్నపురాతిని నూటికి 5, 6 వంతులు హారశోరమును జేర్చిదానింగాల్చి, పొడిఁజేసిన మిక్కిలిబలవత్తర మగునదియును, చౌకయగునదియు నగుసీమెం టేర్పడునని ఆడామ్సుపండితుఁడు (Prof. Adams) నుడివియున్నాడు.

## సీమెంటుయొక్కయుత్పత్తి.

సున్నపురాలనుంచి కాదగువారుణముల కన్న సీమెంటులు బహుత్వరితముగ గట్టిపడి వానికంటెబలవత్తరము లగుచున్నవి. సీమెంటు స్వతస్సిద్ధము లగుకొన్నిసుద్దరాళ్లనుంచియుఁ జేయఁబడుచున్నది. బాహుళ్యముగా పైన వర్ణింపఁబడినరీతిని సుద్దను మంటిని కలిపి, వానిమిశ్రమమును కాల్చి యంత్రసహాయముచేఁ బొడిఁజేసి సీమెంటును తయారుచేసెదరు. హిందూదేశమందును కొన్నిస్థలములందు సీమెంటుయంత్రశాలలు గలవు. చెన్నపురి నొకటిగలదు. సీమెంటును జేయువిధమెట్టియనిన పరిశుభ్రము చేసిననల్లమన్నొకపాలును సుద్ద మూడుపాళ్లను చూర్ణముఁ జేయఁబడును. ఈచూర్ణము

ను నీటితోఁ గలిపి బాగుగ రుద్దెదరు. ఇట్లురుద్దుటచేత నదియొకజిగురైనబురదగా నగును. దీనిని విశాలమైనగచ్చుతటాకములలో నింపి యచ్చటతేరనిత్తురు. తేలిననీరు బహిర్గతమగు. ఆరి, గట్టిబడినబురద పెచ్చులు బట్టీలయందుఁ గాల్పఁబడు. బురద శీఘ్రముగనారుటకును యంత్రములు నిర్మింపఁబడియున్నవి. అట్టివానిలోఁ జేరినది 'రూట్లికిలన' నునది యొకటి. ఇది వలయాకారమై, డెబ్బదియడుగులు నిడువును, నేడడుగులకుఁ గొలతయు గలిగియుండును. కొంచెమువాటముగా గొట్టముయొక్కయిరుసు రెండుపీఠములపై మోపుచేయఁబడి యుండును. గొట్టముక్రిందమంట వేయఁబడి యుండును. ఉన్నతముఖమందుంపఁబడినబురద వేడిమిచే నారి క్రమముగ నధోముఖద్వారమున వెలువడును. బురదను గదల్చుటకు గురుత్వాకర్షణము ముఖ్యకారణ మైనను గొట్టమును దిప్పుటచే బురదశీఘ్రముగ బహిర్గతమగు. బురదలోనుండుమన్నను సుద్దయు నెండుటయేగాక రసాయనమిశ్రమై శిలారూపమగు. ఈరాళ్లను బొడిఁజేయుటకు యంత్రపుతిరుగళ్లు గలవు. ఇవియును గొట్టమువలె నుండు. నిడు పిరువదియైదడుగులు. అడ్డకొలత యైదడుగులు. గొట్టమం దినుపగుండ్లు లేకకఠినమైనశిలలు వేయఁబడి యుండును. గొట్టము నడ్డముగ నిరుసులమీద స్థాపనముఁ జేసి యంత్రసహాయమునఁ ద్రిప్పెదరు. గొట్టము దిరుగునపుడు దానిలోనిసీమెంటురాళ్లను యినుపగుండ్లు నొండొకటి నొరయుటచే సీమెంటురాళ్లు మృదువగుచూర్ణ మగుచున్నవి. చూర్ణము నినుపజల్లెడలో ఝాళించెదరు. ఝాళింపఁబడినచూర్ణమే సీమెంటు.

### సీమెంటుఁబరీక్షఁజేయుమార్గములు.

సీమెంటుపరమాణువురూపముగ చూర్ణింపఁబడినదా యని పరీక్షింపవలెను. రేఖాంగుళమునకు (lineal inch) 50 రంధ్రములు

కాని లోకమును సృష్టించినయాసర్వేశ్వరుఁడు లోకములో బలముగలవియు బుద్ధిసూక్ష్మము కలవియు నగుజీవకోటులన్నియు బలమునందును బుద్ధియందును దమకంటెఁ దక్కువగ నున్నవానిని సంహరించి యాహారాదిసౌకర్యార్థ ముపయోగించుకొనుటకై యుద్దేశించినటుల దోఁచుచున్నది. ఆజీవకోటిలో సంచరించుచు నొకరిభావ మొకరికిఁ దెలియఁబఱచుకొనుమానవులకంటె జంతువులు తక్కువగను, ఆజంతుకోటికంటె స్థూలముగఁ గానిపించుచలనములేనిచెట్లు తక్కువగను నున్నవనుట యెల్లరు నొప్పుకొనవలసినదే. కావున మే మితరజీవకోటిలో సాధ్యమైనంతతక్కువస్థితిలో నున్నవానికి సాధ్యమైనంతతక్కువ శ్రమ నిచ్చి మాయాహారమును సంపాదించుకొందుము. కావున మాపై నాగ్రహము వలదు."

కాని యిఁక నొకప్రశ్న వేయవచ్చును. నీ వాహారమును సంపాదించుకొనుట కేదియో యొకజీవమును దీయుట తప్పదు గావుననది జంతువే యైన నష్ట మేమున్నది యని మాంసాహారులు మనల నడుగ వచ్చును. దీనికిఁ జిన్నతార్కాణమును జూపెదము. ఒకస్త్రీ గర్భవతియై నవమాసములు మోసి ప్రసవసమయమున నెక్కువశ్రమపడుచు మఱికొంతకాలము శ్రమపడినయెడల నామెకుఁ బ్రాణాపాయము కలుగుననునప్పుడు వైద్యుఁ డేమి చేయుచున్నాఁడు. గర్భములోని శిశువును రక్షించుచున్నాఁడా? లేక శిశువును జంపి తల్లిని రక్షించుచున్నాఁడా? ఏల? ఎన్నివిధములఁ జూచినను తల్లికంటె శిశువు చాలతక్కువగ నున్నటుల వానికిఁ దట్టును. అందుచే నెవరిదో యొకరి ప్రాణము పోవలసివచ్చినప్పుడు తల్లిప్రాణముకంటె శిశువుప్రాణమును దీయుటయే శ్రేయస్కరమని లోకము భావించుచున్నది. ఆవిధముగనే జంతువులలోను చెట్లలోను దారతమ్యమును జూడవలసివచ్చి దేని

కో యొకదానికి నష్టము తప్పకపోయినప్పుడు చెట్లకు నష్టము వాటి ల్లుటయే శ్రేయస్కరమని ప్రతిమానవునకుఁ దట్టకమానదు. అందువలన నీరెండవసంశయమును బెట్టుకొనక యెల్లరును శాకాహారమునే ప్రారంభింతురు గాత.

## నాల్గవప్రకరణము.

మూఁడవప్రకరణమున నాహారమును గుఱించియుఁ బానీయములఁ గుఱించియుఁ దెలుపఁబడెను. ఈప్రకరణమున వస్త్రములనుగుఱించి తెలుపఁబడును.

మానవుఁ డితరజంతుకోటికంటె నధికుఁడని సూచించుస్థూలనిదర్శనములలో వస్త్రధారణ మొక్కటి. ఇతరజంతుకోటి కంతకును వస్త్రము లగత్యము కావా? అగత్యము లయినయెడల వానిని ధరించుచున్నమానవుఁడును సృష్టికర్త యగుభగవంతుఁడును తోడిజీవకోటియంతయు వస్త్రవిహీనమువలన బాధపడుచుండగ స్వలాభపరాయణులై నిర్దాక్షిణ్యముగ నూరకుండవచ్చునా? మానవుఁ డట్టిదుర్గణమును గలిగియున్నాఁడని యనుకొన్నను న్యాయమూర్తి యగుభగవంతుఁడు మానవునియందు దయయు నితరజంతుకోటియందు నిర్దయయుఁ జూపించునా? అటు లెన్నటికిని జరుగదు. తమపొట్ట గడుపుకొనుటకు సంపాదించుకొననేరనిసంతానమునకుఁ దల్లిదండ్రులు కాలానుసరణముగ వలయువస్త్రాహారముల నిచ్చుచున్నటులనే భగవంతుఁడితరజంతుకోటికి బుద్ధిని బ్రసాదించియుండకపోవుటచే నవి తమకు వలయువస్త్రములను సేకరించుకొననేరవని యెంచి వానికి వస్త్రముల

యగత్యము లేకుండునట్లును, మానవునికి బుద్ధిని బ్రసాదించియున్నాఁడు గావున నీతనికి వస్త్రధారణ మగత్యముగ నుండునట్లును భగవంతుఁడు శరీరనిర్మాణమునం దేర్పాటుచేసియున్నాఁడు.

ఇందులకు దృష్టాంతముల ననేకములను జూపవచ్చును. సామాన్యముగ జంతువులకన్నిఁటికిని మిక్కిలి దళసరి గలిగినచర్మముండును. వృక్షములకుఁ గూడదళసరిచర్మ మున్నదిగదా! మానవునిశరీరమును గప్పుచున్నచర్మ మతిసున్నితమై యెండతాఁకునకును చలిగాలికిని శరీరమున కేవిధమైనరక్షణము నీయదు. దళసరిచర్మముగలజంతువులలో నేనుగును దృష్టాంతముగఁ దీసికొనవచ్చును. పశువులకుఁ జర్మము దళసరిగ లేకపోయినను వేసవిని చల్లగాలి వచ్చుట కనుకూలించుటకును, శీతకాలమునఁ జలి లేకుండఁజేయుటకును, నుపయోగపడునట్టి నెటుకలను భగవంతుఁడు ప్రసాదించియున్నాఁడు. చర్మముగలజంతువులకుఁ గూడ శీతలప్రదేశములయందు నివసించువానికన్నిఁటికిని దట్టమైన రోమసమూహము శరీరమునంతయుఁ గప్పునట్లును వేడిప్రదేశములలో నివసించునాజంతువులకే యంతదట్టమైన రోమరాజి లేకుండునట్లును భగవంతుఁడు నిర్మించియున్నాఁడు. ఇందులకు నిదర్శనముగ శీతలదేశములో నివసించుకుక్కలకును వేడిప్రదేశములయందలి కుక్కలకును గలభేదమును జూపించవచ్చును. ఒక్కకుక్కల కననేల? అనేకజంతువులకు నటులనే యుండును. ఇఁక మానవునిగతి యేమి?

జంతుసముదాయమునకు శీతలదేశములలో నున్నవాని కొకవిధమైనశరీరాచ్ఛాదనమును నుష్ణదేశములలోనివానికి మఱియొకవిధమైనయాచ్ఛాదనమును భగవంతుఁడు సృష్టించి యెట్లు దృష్టాంతము చూపెనో యటులనే శీతలదేశములలో నివసించుమానవులు శరీరమును బాగుగఁ గప్పివేసి పైనున్నశీతమును శరీరమునకుఁ దాకనీయ

కుండునట్టివస్త్రములను, నుష్ణదేశములోనిమానవులు పరిశుభ్రపదార్థములను జెమటరూపముగా నున్నవానిని వాయుమూలముగాఁ గొంపోవుటకు వీలుగ నుండునట్టివస్త్రములను ధరించవలయును. అందువలననే శీతలదేశములలో నున్నపాశ్చాత్యులందఱును నఖశిఖపర్యంతము వ్యాపించు బిగువైనదుస్తులను, శీతకాలములో నున్నితోఁ జేయఁబడిన వానిని గూడను, ధరించుచుందురు. కాని యుష్ణదేశములలోనివారు సన్ననివస్త్రములను ధరింతురు. మిక్కిలియుష్ణప్రదేశములు కొన్నిఁటిలో మానవులు పూర్తిగనో, నగమో, దిగంబరులైకూడ చరించుచుందురు. కాని వారు నాగరికులు కారు. మానవుఁడు గౌరవముతో బహిరంగముగ నాగరకసంఘమునందు సంచరించవలయుననిన శరీరమున కాచ్ఛాదన మేదోయొకటి యుండవలయునని యెల్లరు నొప్పుకొనుచున్నారు. అందుచే వస్త్రధారణ ముష్ణదేశీయుల కగత్యమగునా కాదా యనునంశ మిచట విచారణీయము కాదు.

భగవంతునియుద్దేశప్రకారము పైఁజెప్పఁబడినదృష్టాంతముల వలన నుష్ణదేశీయులకు సన్ననివస్త్రములును శీతలదేశీయులకు దళసరి వస్త్రములు నుండవలయునని తోఁచుచున్నది. హిందూదేశ మెందుఁ జేరును? ఉష్ణదేశములలోనా? శీతలదేశములలోనా? రెండింటిలోను జేరును. ఉత్తరభాగము శీతలమైనదియు దక్షిణభాగ ముష్ణమైనదియుగ నున్నది. అందులో మనయాంధ్రదేశమంతయుఁ బూర్తిగ నుష్ణభాగముననే యుండును. కావున మన కుష్ణదేశపువస్త్రములే ధరించవలసినవి గాని శీతలదేశపుదుస్తులు పనికిరావు. కాని పాశ్చాత్యసోదరులు మనదేశమునకు వచ్చినప్పటినుండియు మనము వారిదుస్తుల ననుకరింపమొదలిడితిమి. ఈయనుకరణమువలన వారిగౌరవమునకుఁ బాత్రుల మగుదుమని యెవ్వరైన భ్రమపడవచ్చును.

# వ్యవసాయము.

## రైతు తనపొలమునందు నివసించుట.

హిందూదేశమున వ్యవసాయాభివృద్ధికి జరగవలసిన మార్పుల లో రైతులు సాధ్యమైనంతవఱకుఁ దాము సాగుచేయు పొలములందే నివసించుట యొకటి. ఇట్లు నివసించిననేకాని కృషీవలునికాలమును శ్రద్ధయుఁ బొలముమీఁదఁ జరుగుపనులకుఁ బూర్తిగ లభింపవు. అమెరికాసంయుక్తరాష్ట్రములు మున్నగు దేశములలో రైతు తాను సాగుచేయు పొలముమధ్య నివసించుటచేతనే మిగులఁ దక్కువసంఖ్యగల మనుష్యుల సాహాయ్యముతో నొకొక్కఁడు నూటయేబది యకరముల వఱకు సాగుచేసి యపరిమిత లాభమును బొందుచున్నాఁడు. హిందూదేశమందును తోటలు మెండుగఁగల కొన్నిగ్రామములలో నెవరితోటలో వారు నివసించునాచారము గలదు. ఈయాచార మితరవ్యవసాయదారు లవలంబింపక పోవుటకుఁ గొన్ని హేతువులు గలవు. కాని యవరోధము లంతగా లేనిచోట్లఁగూడ వ్యవసాయదారులు తమపొలములను విడిచి యనారోగ్యకరములగు పల్లెలందే నివసించుట శోచనీయము. ఈవ్యాసమునందుఁ గృషీవలురు తమపొలములందు నివసించుటకుఁ గల సాధకబాధకములను గూర్చియు, నట్లునివసించుటకుఁ దగిన సౌకర్యములేర్పడుటకుఁ బ్రజలును దొరతనమువారును జేసికొనవలసిన యేర్పాట్లను గురించియు సంగ్రహముగ వ్రాయఁబడును.

మొదట వ్యవసాయదారుఁడు తనపొలముమీఁదనే నివసించుటవలని లాభములు తెలుపఁబడును.

1. వ్యవసాయదారుఁ డూరిలో నివసించుచు దూరమున నున్న పొలమునకుఁ బోయివచ్చుటలోఁ గొంతకాలము వ్యర్థమగును. పొలముననే నివసించు నెడల నీకాలమును శ్రమయు నచట జరుగు పనులకే వినియోగపడును. యజమానియొక్క యునికి పనివాండ్ర నెపుడును, ఏమరియుండనీయదు. పనివాండ్రకే పనివిషయమైన సందేహము గలిగినను గ్రామమున కెవరైనఁ బరుగెత్త నవసరము లేకయే వెంటనే నివృత్తి యగును. పనికాటంకమును గలుగదు.

2. రైతెచటనుండునో యాతని జీవధనమును (Live Stock) నచటనే యుండవలయును. లేనియెడల నది భద్రముగ నుండజాలదు. పిల్లలను దల్లియే స్వయముగఁ జూడనియెడల వారలకెట్లు సదుపాయము జరుగదో యట్లు రైతు తనపశువులను దానే స్వయముగఁ జూచుకొననియెడల వానికి సదుపాయము జరుగదు. కావున రైతు గ్రామమున నివసించు నెడల నాతనిపశువులును గ్రామమునందే యుండవలసి యుండును. పశువులుగూడ రైతుతోఁ బాటు ప్రతిదినమునను బొలమునకుఁ బోయి తిరిగివచ్చుచుండవలయును. ఇట్లు రాకపోకలందుఁ గొంతకాలమును శ్రమయు వృథయగుటయేకాక పొలమునుండి పశువులకు వలయు గడ్డిగాదములను గ్రామమునకుఁ దెచ్చుటయు గ్రామము నుండి పశువులపేడ త్రొక్కుడుచెత్త మొదలగునవి పొలమునకుఁ దోలుటయుఁ గొంతపని పుచ్చుకొనును. పశువులు గ్రామమునుండి పొలమునకును, పొలమునుండి గ్రామమునకును దిరుగుటలో వానిమలమూత్రములు పూర్తిగఁ బొలమునకుఁ జేరక కొంతవఱకు నష్టమయి పోవును. అందరిపశువులును గ్రామమునందే యుండుటయు, నొకేమంద

బయలునఁ గొంతకాలముండుటయు వానితెగుళ్లు వృద్ధియగుటకవకాశమును గలిగించును. అంటురోగమేదయిన నొకపతి పశువులలోఁ బ్రవేశించినయెడల నందరిపశువులకును ముప్పగలుగును. ఎవరిపొలమున వారిపశువులుండునెడల నీభయమంతగానుండదు.

3. వ్యవసాయదారులందఱును గ్రామములం దింటికిల్లంటునట్లిండ్లఁగట్టుకొని తగినవీధులుండుట గాని వానిని శుభ్రపఱచుటగాని లేకపోవుటచే ననారోగ్యకరమగు పరిస్థితులేర్పడును. క్రొత్తగా నిర్మింపఁబడిన గ్రామములందుఁ దక్క సామాన్యముగ బ్రతిగ్రామమునందు నూరిబయట నేవో యొకటిరెండు నూతులుండును గాని యూరిలోపల మంచినీళ్ల బావులుండుటరుదు. ఊరివారందఱును నొకటిరెండిటినుండియే నీటిని దీసికొనవలసి యుండుటచే నేదేని యంటువ్యాధి గ్రామమున నొకరియింటఁ బ్రవేశించినయెడల నాసంపర్కమాయింటివారిమూలమున నీనూతులనీటికిఁ గలిగి వ్యాధి గ్రామమునందంతయు వ్యాపించును. పొలములలో నివసించునపు డెవరినూతినీటిని వారే యుపయోగించుకొనుటచే నిట్టిప్రమాదము లేదు.

రైతులే కాక వారలపసువులును గ్రామములందున్న యెడల వానినుంచుకొట్టములు సరియైనవి గాకపోవుటచేతను, పేడకుప్పలెండ కెండుచు వానకుఁదడియుచు నుండుటచేతను గ్రామము మఱింత యుపరిశుద్ధమైనదియు, ననారోగ్యకరమైనదియు నగుచున్నది.

4. వ్యవసాయదారుని నివాసము పొలములోనే యైనయెడల వానిపిల్లలు పసితనమునుండియు వ్యవసాయసాంప్రదాయములను బ్రత్యేకకృషిలేకయే గ్రహింపఁగలుగుదురు. గ్రామములందు నివసించుటచేఁ బిల్లలకుఁ జిన్ననాటనుండియు జ్ఞానశూన్యులగు పెద్ద లొకరితో నొకరు తిట్టుకొనుటయుఁ గొట్టుకొనుటయు గోచరించుచుండుటచే

నవియే యుండవచ్చును గాని, వారలకు వలయు మంచినడవడియుఁ బ్రకృతిజ్ఞానమును గలుగవు.

5. పొలమునందు ఫలించు ధాన్యాదులన్నియు రైతు గ్రామమున నివసించునెడల నచటికిఁ దోలుకొనవలసివచ్చును. అతఁడు పొలమున నివసించు నెడల నవియు నచటనే యుంపఁబడును.

ఇంతవఱకు రైతు పొలమున నివసించుటవలని లాభములును గ్రామమునందుండుటవలన నష్టములును మాత్రము పేర్కొనఁబడెను. ఇటుపైన హిందూదేశమున రైతులు పొలములందు నివసించుటకుఁ గల కొన్ని యభ్యంతరములును వానిని దొలఁగించుటకుఁ దగిన యుపాయములును వివరింపఁబడును. మన యాంధ్రదేశములోని రయితులు వానిని సావధానచిత్తులరై గమనించి సాధ్యమయినంతవఱకు వానిని నిర్మూలింపఁ బ్రయత్నించెదరుగాక !

# మూఁడవప్రకరణము.

## ఆరిస్టాటలుయొద్ద శుశ్రూష.

అలగ్జాండరు పండ్రెండుపదమూఁడువత్సరములవాఁడై యున్నప్పుడు ప్రసిద్ధికెక్కిన 'ఆరిస్టాటలు' యొద్ద నొప్పగింపఁబడెను. ఈ సుప్రసిద్ధగురువునొద్ద శిష్యుఁడుగా నలగ్జాండరు పంపఁబడుటకు సౌకర్యములుగూడ నటులనే తటస్థించెను. మేసిడోనియాకు సమీపమున నున్నథ్రేస్ (Thrace) అనునొకచిన్నదేశ మీతనిజన్మస్థానము. ఈతనితండ్రి ఫిలిప్పుయొక్క తండ్రిగారియాస్థానమున రాజవైద్యుఁడుగ నుండెడివాఁడు. ఆసంబంధమువలన ఫిలిప్పున కీతఁడు పరిచయుఁడయ్యెను. ఫిలిప్పుకూడ నారిస్టాటలుయొక్క యాధిక్యమును గ్రహింపఁగలిగినసరసుఁ డయినటుల నాతఁడు తనపుత్రజననమును దెలియఁబఱచుచు నారిస్టాటలునకుఁ బంపినసందేశమువలనఁ దేటపడఁగలదు. అందాతఁ డిట్లు వ్రాసెనఁట. "నాకుఁ బుత్రుఁడు జన్మించినాఁడనుశుభవార్తను దెలుపుట కెంతయు సంతసించుచున్నాను. ఈపుత్రుఁడు తమవంటిమహానుభావులు జీవించియున్నకాలములో జన్మించినందువలనఁ దమచే శిక్షితుఁడై జ్ఞానవంతుఁడుగఁ జేయఁబడి నాకును నాసింహాసనమునకును నధికగౌరవమును సంపాదింపఁగలఁడని నాయొక్క సంతోష మినుమడించుచున్నది."

ఫిలిప్పుటుల వ్రాయుటకుఁ దగినయాధారము లేకపోలేదు. ఏలయన నలగ్జాండరు కొంతకాలము గడచినతర్వాత దేశములను జయించి పెద్దరాష్ట్రమును నిర్మించి ప్రాక్పశ్చిమములను గలుపుటకు నెటుల మార్గదర్శకుఁడయి రాజధర్మమును నిలువఁబెట్టుకొనెనో యు

టులనే ఆరిస్టోటలు ప్రకృతిని జయించినూతనజ్ఞానసారమును శాస్త్రసాంప్రదాయములను మానవమానసికప్రపంచకమునకుఁ బ్రసాదించి గురుపదవిని సార్థకము చేసికొనెను. ఇంతప్రసిద్ధిఁ జెందినగురువునొద్ద విద్యనేర్పించినందుల కాతనికి వలసినఫలము నిచ్చి ఫిలిప్పును కొమరుఁడునుగూడ నాతనిని సంతోషపెట్టిరి. ఆరిస్టోటలుయొక్క జన్మస్థాన మైనపట్టనము మొదట ఫిలిప్పువలనఁ గారణాంతరములవలన నాశనము గావింపఁబడెను. తరువాత విద్యాగురువును గౌరవించుటకై యాపట్టనమును మరలఁ గట్టించి యందలి నివాసులను, సేవకులుగ దేశాంతరములం దున్నవారిని స్వస్థానమునకు వచ్చునటులఁ జేసెను. అలగ్జాండరు తాను పెద్దవాఁడైనతర్వాత గురువుగారు ప్రకృతిశాస్త్రపరిశోధనలఁ గావించుటకై యాసియాఖండమునం దంతటనుసహస్రసంఖ్యగలమనుజు లాయనయాజ్ఞకు బద్ధులై మెలఁగుచుందునటుల నియమించి యీయనపరిశోధనలనిమిత్త మమితమయినబంగారము నాయనయధీనమునం దుంచెను.

అలగ్జాండరుయొక్క గురువుగారిపాఠశాల మీజా (Meiza) యనునగరమునం దుండెను. అం దాతఁడు నాలుగువత్సరములు విఘ్నములేవియు లేకుండ విద్య నభ్యసించెను గాని తరువాత నాల్గువత్సరములవఱకు విద్యాభ్యాసమును మానివేయక రాజకార్యములయందు మగ్నుఁడై యున్నను తెరపియున్నకాలములయందుమాత్రము విద్య నభ్యసించుచుండెను. ఈవిధముగ క్రీ॥ పూ॥ 344 మొదలు క్రీ॥ పూ॥ 336 వఱకు నుండు నెనిమిదివత్సరములును అనగాఁ బదమూఁడవవత్సరము మొదలిరువదియొకటవవత్సరముపూర్తి యగువఱకు నీమహామహునియొద్దవిద్య నభ్యసించుభాగ్య మలగ్జాండరున కబ్బెను. గురువునొద్ద తా నుత్తమమైనవిద్య నభ్యసించితి ననుజ్ఞాన మాతని కుండెను.

అతఁడు పలుమా రిటులఁ బలుకుచుండెనఁట. “ మాతండ్రివలన మానవజన్మమును మాగురువుగారివలన సచ్ఛీలమును బడయఁ గలిగితిని.”

ఈపాఠశాలయం దలగ్జాండ రొక్కఁడే విద్యార్థి కాఁడు. ఈతనికి సహపాఠకు లనేకులు గలరు. ఇట్టిసహపాఠకు లనేకులుండుటకు గురువుయొక్కవిద్యాపద్ధతియే ముఖ్యమైనకారణము. ఏలయన నాతని పద్ధతిప్రకారము విద్య, ముఖ్యముగా నైతికవిద్య బాలురయందుఁ బరస్పరస్నేహము వృద్ధినొందినకొలఁదియు వృద్ధినొందుననియు నొకరియందలి శరీరనైర్మల్యము నౌదార్యము మున్నగుసద్గుణములు రెండవవారి కలవడి యీరీతిగ మొత్తముమీఁద బాలురు స్వచ్ఛమైననడత గలవారై యభివృద్ధినొందుదు రనియు నాతనియాశయము. అందుచే నాతఁ డెప్పుడును రాజకుమారులను గూడ సంఘమునందే విద్యనభ్యసించునటులఁ జేయవలెననుచుండెడువాఁడు గాని ప్రత్యేకవిద్యాభ్యాసమున కొప్పుకొనెడువాఁడు గాఁడు. సంఘముతో విద్యాభ్యాసమువలన పోటీలు హెచ్చియొకరిని రెండవవారు మించవలెననుకుతూహలముతో బాలురు మిక్కిలి బుద్ధిచాతుర్యము గలవారయ్యెదరని యాతనియభిప్రాయము. ఈయభిప్రాయమునకుఁ దార్కాణముగ నాతఁడు తనయొద్ద నున్నశిష్యుల నందఱి నొకసారి పిలిచి “ నాయనలారా! మీరు పెద్దవారై రాజ్యము చేయుచున్నప్పుడు మీకుఁ జిన్ననాటి గురువునైన నా కేమికానుక నిత్తురు?” అని యడిగెను. ఒకఁడు మిగిలినవారందఱు నాతని గౌరవించునటులఁ జేసెద ననియు వేరొకఁ డాతనిఁ బ్రధానమంత్రిగఁ జేసికొనెద ననియు నీవిధముగఁ దెలుపుచుండగ నలగ్జాండరు ముందురానున్నకార్యగతిని గుఱించి యడుగుట భావ్యముఁ గాదనియు నట్టిసమయము వచ్చినతర్వాతఁ బ్రశ్న మడిగినఁగాని

తాను సమాధానము చెప్పఁదలఁచుకొనలేదనియుఁ దెలిపెను. అందు పై గురువు "సెబాస్. కుమారా! నీవే నాకు నచ్చినవాఁడవు. నీవు ప్రపంచమునంతను జయించి యేకచ్ఛత్రాధిపతిగ నేలెదవు." అని దీవించెనఁట.

అట్టిగురువుయొద్ద విద్యాభ్యాసము ప్రారంభింపకపూర్వ మలగ్జాండరు కొంచెముగా వ్రాయుట, చదువుట, చిత్రలేఖనమునందుఁ గొంచెము ప్రవేశము, వేణుగానము, వీణవాయించుటయందుఁ బ్రారంభము, చిన్నచిన్నవ్యాయామక్రీడలు మున్నగువానియందు శిక్షితుఁడయ్యెను. అరిస్టాటలుయొద్ద విద్యనభ్యసించుటవలనఁ బైనఁజెప్పఁబడినవానియన్నిఁటియందు నాతనికి జ్ఞానము నభివృద్ధినొందెను. ముఖ్యముగా శరీరపరిశ్రమమునందును, గావ్యాభిరుచియందును బరిపూర్ణప్రజ్ఞ యాతని కలవడెను. ఆతఁడు చిత్రలేఖనమునం దంతగా బ్రజ్ఞావంతుఁ డయ్యెనని చెప్పుటకు వీలులేదు.

ఆతనికి కించిత్ప్రజ్ఞ కలిగిన యీచిత్రలేఖనము విషయమై తెలుపఁబడునొకకథను వివరపఱచి తరువాత విశేషప్రజ్ఞ గలిగిన వ్యాయామకావ్యాదులను గుఱించి విపులముగ నేర్చుకొనవచ్చును.

ఒకానొకపర్యాయ మొకమేటిచిత్రకారుఁడు రాజైనయలగ్జాండరుయొద్ద కొకచిత్తరువును స్వయముగ లిఖించి తెచ్చెనఁట. దానియొక్కప్రాశస్త్యము నలగ్జాండరు గ్రహించలేకపోయెనఁట. కాని యాతనియశ్వము చిత్తరువులోనియశ్వమును జూచి నిశ్చయమైనయశ్వమని భ్రమఁజెంది సకిలించెనఁట. అప్పుడు చిత్రకారుఁడు ప్రభువుతో నిటులఁ బల్కెనఁట. "అయ్యా! తమహయము తమకంటె నాకు వసరనమైనదిగఁ గన్పట్టుచున్నది."

ఈచిత్రకారునికి సంబంధించినదియే మఱియొకకథను జెప్పెద

డు. ఒకానొకసమయమున నలగ్జాండ రాతనిపాఠశాలకుఁ జని యాతఁడు లిఖించినచిత్తరువులను జూచి వానియందు లోపము లున్నటుల బాహాటముగ ఖండింప మొదలిడె నఁట. అప్పుడు చిత్రకారుఁ డీయనతో మెల్లగా “ అయ్యా! తమయభిప్రాయములను వెల్లడింపకుఁడు. మిమ్ములను జూచి నాయొద్ద పనిచేయువాం డ్రిందఱును నవ్వెదరు.” అని నుడివెనఁట.

పై రెండుచిన్నయంశములవల్లను నలగ్జాండరునకుఁ జిత్రలేఖనమునం దేమియు జ్ఞానము లేదని వెల్లడి యగుచున్నది. ఆవిషయమునం దభిరుచి లేశమును లేనిరాజకుమారునకు నీచిత్రలేఖనమును బోధించుటలో ఆరిస్టాటలుయొక్క యుద్దేశ మెద్దియన నాతఁడు పెద్దవాఁడై రాజ్యము చేయుచున్నప్పుడు చిత్రలేఖనమునందుఁ బ్రవీణులైనవా రేవైనఁ జిత్తరువులఁ దీసికొనివచ్చినప్పుడు మంచివాని చెడువానిని విడఁదీయఁగలిగిననేర్పలవడుటయే యని యాతఁడు తెలుపుచుండెను. కాని పైకథలవలన నట్టిప్రజ్ఞ యలగ్జాండరున కలవడినటులఁ దోఁచదు.

ఇఁకఁ గావ్యనాటకాదులయందలియాతనిప్రజ్ఞనుగురించి యించుక తెలిసికొందము. అతఁ డనేకగ్రంథములను జదువుచుండెడివాఁడు. ముఖ్యముగా ‘ఇలియడ్’ (Iliad) అనునొకపురాణమునాతఁడు పఠించుచుండెడివాఁడు. భరతవర్షమునకు భారత మెట్టిదో గ్రీసుదేశమున కాగ్రంథ మట్టిది. మనవ్యాసునివంటి ‘హోమర్’ (Homer) అనునొకమహానుభావుఁ డాగ్రంథమును రచించెను. హిందూదేశమున యోధధర్మములను నేర్చుకొనఁదలఁచినవారు భారతయోధులచర్యలను బఠించుట కుత్సహించునటులే యలగ్జాండరుగూడ నమితముగ నీ ‘ఇలియడ్’ లోనియోధులచరితములను వినుటకుఁ గుతూహలుఁడుగ

నుండెను. యోధులకుఁ గావలసినవిషయములన్నియు నందుఁ గానిపించునని యాతని నమ్మకము. అందుచే నెల్లప్పుడు నాతఁడా గ్రంథము నొకదానిని దనయొద్ద నుంచుకొనుచుండెడివాఁడు. ఇది యొక్కటియే కాక యితరములగుగ్రంథములను గూడ ననేకముల నాతఁడు పఠించుచుండెను. ఆసియాఖండమునందు దండయాత్ర నలుపుచున్నప్పుడు తగినన్నిగ్రంథములు తనయొద్ద లేకపోవుటచేఁ దనదేశములోని 'హార్పలస్' (Harpalus) అనునొకనిపేరఁ దనకుఁ గావలసినగ్రంథముల నన్నిఁటిని బంపుమని యుత్తరము వ్రాసెను. ఎన్నిగ్రంథములను జదువుచున్నను 'ఇలియడ్' యందుమాత్ర మాతని కన్నిఁటికంటె నెక్కుడాదరము గలిగియుండెను. తాను యుద్ధములను జేయుచున్నప్పుడు మధ్యమధ్యవచ్చుకష్టసమయములయం దెల్లప్పుడు నాతఁడాగ్రంథపఠనమువలననే శాంతిని బొందుచుండెను. ఒకానొకసమయమునం దాఫ్రికాఖండమున నైలు (Nile) నదీముఖద్వారమున నొక పట్టనమును నిర్మించవలెనని యెంచి స్థలనిర్దేశమునకు వ్యాకులపడుచుండగా నీగ్రంథములోనిరెండుపంక్తులు స్మరణకు వచ్చి వెంటనేవానివలన జనించినయుత్సాహ మతిశయింప "ఆహా! హోమ రెంత మంచిశిల్పి!" యని యాశ్చర్యమును బొంది స్థలమును నిర్దేశించి యా కట్టినపట్టనమునకుఁ దనపేరున నలగ్జాండ్రియా యనుపేరు పెట్టెను. ఇప్పటికి నది యా పేరుననే పిలువఁబడుచున్నది.

ఆగ్రంథమునందును, ఆకవియందును నమితమైన గౌరవ మలగ్జాండరునకుఁ గుదురుటకు గురువైనయారిస్టాటలే కారణము.

శౌర్యలక్షణములైన శరీరదార్ఢ్యము వ్యాయామము మున్నగు వానినిగుఱించి కొంత తెలుపవలసియున్నది. ఆతఁడు మిక్కిలి చురుకుగఁ బరుగెత్తఁగలఁడఁట. కందుకక్రీడయం దాతనికి మంచినేర్పు గలదు.

